






# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544

తెలుగు సంచలన దిన పత్రిక





పబ్లిష్ : తెలంగాణ ఆదివారం 18 -05-2025 సంపుటి : 01 సంచిక :160 ఎడిటర్ ; పెనుగొండ సతీష్ పేజీలు ; 08 వెల ; 5 రూ/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla




సీఎం రేవంత్ రెడ్డి కి పుష్ప గుచ్చం అందజేస్తున్న నోబెల్ గ్రహీత అభిజిత్

## సిఎంతో నోబెల్ గ్రహీత
# అభిజిత్ భేటీ


- త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు
- బోర్డులో భాగస్వామి కావాలని రేవంత్ అభ్యర్థన

**హైదరాబాద్, మే17 (ఆకాంక్ష):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థికశాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్టు- చెప్పారు. ఈ బోర్డులో భాగస్వామ్యం కావాలని అభిజిత్ బెనర్జీని కోరగా.. అందుకు ఆయన అంగీకరించారు. ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని సలహా ఇచ్చారు.
ఆర్థిక శాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పథకాలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాసేపు ముచ్చటించారు. శనివారం బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఆదాయాన్ని పెంచేందుకు ఉన్న మార్గాలు, ఆర్థిక క్రమశిక్షణ, పట్టణాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టించడంతో పాటు తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. శతాబ్దాల చరిత్ర ఉన్న హైదరాబాద్ విజన్ ను, ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులకు

మిగతాది 2 లో...



## భారత్ దాడులతో తీవ్రంగానే నష్టపోయాం
### ఎట్టకేలకు అంగీకరించి పాక్ ప్రధాని



**ఇస్లామాబాద్, మే17 (ఆకాంక్ష):** భారత్ దాడులపై పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇన్ని రోజులు బుకాయించిన పాక్.. భారత్ దాడులు చేసిందని ఒప్పుకుంది. శుక్రవారం ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాక్ ప్రధాని షరీఫ్ ప్రసంగిస్తూ.. నూర్ ఖాన్‌తోపాటు- పలు వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని అంగీకరించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారత్ ఖచ్చితమైన దాడులు జరిపినట్లు ధృవీకరించారు. భారత ఆపరేషన్ ప్రారంభమైన కొన్ని క్షణాల తర్వాత, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ తనను తెల్లవారుజామున 2.30 గంటలకు నిద్రలేపారని షరీఫ్ అన్నారు. జనరల్ మునీర్.. నాకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి దాడుల గురించి తెలియజేశారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే క్షణం. ఆ సమయంలో మా వైమానిక దళం స్థానిక సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించిందని షరీఫ్ చెప్పారు. కాగా, బిజెపి జాతీయ ఐటీ- విభాగం చీఫ్ అమిత్ మాల్వియా.. పాక్ ప్రధాని మాట్లాడిన వీడియో ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. ఇది ఆపరేషన్ సిందూర్.. ధైర్యం, సామర్థ్యానికి నిదర్శనం అని

మిగతాది 2 లో...

## మిషన్ భగీరథకు మోకాలడ్డు
### ఫ్లోరైడ్ ప్రాంతాలకు విముక్తి పట్టని కాంగ్రెస్
### మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు



**నల్లగొండ, మే17 (ఆకాంక్ష):** మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ జరిగేదని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. అయితే కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ కొనసాగించడం లేదన్నారు. ఇంటింటికి నీరు వస్తేనే ఫ్లోరైడ్ దూరం అవుతుందిన జగదీశ్వర్ రెడ్డి అంగీకరించారు. ఇందుకు భగీరథ ఒక్కటే పరిష్కారం అన్నారు. భూగర్భ జలాల వినియోగం తగ్గితేనే ఇది సాధ్యం అన్నారు. శాశ్వత కరువు, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించాలన్న పథకం ముందుకు సాగక పోవడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు శాప విమోచనం కలగడంలేదు. జిల్లాలోని దేవరకొండ, మునుగోడు, ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో పోరాడుతున్నారు. ఫలితంగా నక్కలగండి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించనున్నట్టు ఆనటి కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించి, ముప్పై లక్షలు కేటాయించింది. కానీ ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని నేటికీ పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మంచినీటి లక్ష్యం నెరవేరడం లేదు. శ్రీశైలం ఎడమగట్టు సొరంగం పథకాన్ని చేపట్టి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీరు నల్గొండ జిల్లాలో అదనంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 700 గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో గతంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీశైలం కుడి, ఎడమ కాల్వలకు శంకుస్థాపన చేశారు. అయితే కుడి

మిగతాది 2 లో...

## డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం
### ఎక్స్ వేదికగా పోలీసులకు సిఎం రేవత్ అభినందనలు



**హైదరాబాద్, మే17 (ఆకాంక్ష):** డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు:అనంతలో తిరంగా ర్యాలీ
### భారత్ సత్తా చాటిందన్న మంత్రి పయ్యావుల



**అనంతపురం, మే17 (ఆకాంక్ష):** ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ అనంతపురంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా.. జాతీయ జెండా చేత పట్టు- కుని నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్.. ఎమ్మెల్యేలు దగ్గుపాటి, పల్లె సింధూర, బండారు శ్రావణి ఇతర ప్రజా ప్రతినిధులు సహ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,

మిగతాది 2 లో...

## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం
- హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్, మే17 (ఆకాంక్ష):** తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడించారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్‌ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు

మిగతాది 2 లో...

## చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు
### హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక



**హైదరాబాద్, మే17 (ఆకాంక్ష):** నగరంలోని చెరువుల్లో మట్టి, నిర్మాణ వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువులపై నిఘా ఉంటుందని, మట్టిపోసిన వారిని సాక్ష్యాధారాలతో పట్టు-కుని క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. పలు రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టు ప్రతినిధులతో హైడ్రా కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన రంగనాథ్.. చెరువుల పరిరక్షణపై దిశానిర్దేశర చేశారు. బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టర్లు కలిసి.. మట్టిని ఎక్కడపోయాలో ముందుగానే ఒక అవగాహనకు రావాలని సూచించారు. అలా కాదని ఎవరికి వారు మట్టిని తరలించే పని కాంట్రాక్టర్‌కు అప్పగించాం.. ఆయన ఎక్కడ పోస్తే మాకేంటి అనేలా వ్యవహరిస్తే అందరిపైనా కేసులు పెడతామని హెచ్చరించారు. ట్రాన్స్‌పోర్టు ఖర్చులు మిగులుతాయని దగ్గర్లోని చెరువుల ఒడ్డున పడేస్తే వాహనాలు సీజ్ చేయడంతోపాటు డ్రైవర్, వాహన యజమాని, మట్టిని ఎక్కడి నుంచి

మిగతాది 2 లో...

## సపి ఆనంద్‌కు సిఎం రేవంత్ అభినందనలు



**హైదరాబాద్,మే17(ఆకాంక్ష):** ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్ అవార్డును అందుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసారు. దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్‌లో అవార్డు అందుకున్న సీపీ దానిని సిఎంకు వివరించారు.. 138 దేశాలతో పోటీ-పడి ప్రపంచంలోనే తెలంగాణ నంబర్ వన్ గా నిలవడంపై సీవీ ఆనంద్ ను సిఎం రేవంత్ అభినందించారు. ఈ సందర్భంగా నగర పోలీసులను సిఎం అభినందించారు. ఇలాగే ముందుకు సాగాలన్నారు.

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు
### కరీంనగర్ వేదికగా కెసిఆర్ ఉద్యమ పిలుపు
### అదో చారిత్రక సన్నివేశమన్న కెటిఆర్



**హైదరాబాద్, మే17 (ఆకాంక్ష):** దశాబ్దాలపాటు - దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు

మిగతాది 2 లో...

ఆకాంక్ష
T/TG/2024/0523/7229/1544
తెలుగు సంచలన దిన పత్రిక
ఆదివారం 18 - 05 - 2025
ఆకాంక్ష ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ

# భారత్ దాడులతో తీవ్రంగానే నష్టపోయాం

పేర్కొన్నారు. సిందూర్‌తో ఉగ్రవాదుల్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' తో పాక్ పై భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. ఆ దేశంలోని ఉగ్ర స్థావరాలు, వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. భారత్ దాడితో తోకముడిచిన దాయాది.. చివరికి కాళ్లబేరానికి వచ్చింది. అయితే, ఇన్నాళ్లూ తమకు జరిగిన నష్టాన్ని కప్పిపుచ్చుకుంటూ వస్తోన్న పాక్.. తాజాగా దాన్ని అంగీకరించింది. తమ కీలక ఎయిర్‌బేస్‌లపై భారత్ వైమానిక దాడులు జరిపిందని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మీడియా సాక్షిగా ఒప్పుకున్నారు. మే 10 తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారతదేశం జరిపిన ఖచ్చితమైన దాడులను ధ్రువీకరించారు.

# మిషన్ భగీరథకు మోకాలడ్డు

కాలువ పనులు పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీని పెండింగ్‌లో పెట్టి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరిగింది. శ్రీశైలం సొరంగం పథకాన్ని చేపట్టాలన్న జిల్లా ప్రజల ఆందోళనతో అనుమతిచ్చారు. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించనందున పూర్తికాలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్లు గడిచినా ఈ ప్రాజెక్టు పూర్తికాదు. కాబట్టి తక్షణమే పూర్తిచేసి అందులో అంతర్భాగమైన నక్కలగండి (లోయర్‌డిండి) రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలి. ఈ పథకంలో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ద్వారావచ్చే నాలుగువేల క్యూసెక్కులలో మూడువేల క్యూసెక్కులను దిగువ డిండి (నక్కలగండి) జలాశయం నుంచి రెండు స్టేజీలలో ఎగువ డిండికి 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 3.4 లక్షల ఎకరాలకు సాగునీరందించే సౌకర్యం ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా వచ్చే నీటిని నక్కలగండి (చందంపేట మండలం) వద్ద 7. టీఎంసీల సామర్థ్యంతో లోయర్ డిండి రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఎడమ కాలువ ద్వారా ఏఎమ్మార్పీకి సరఫరా చేస్తారు. గోనబోయినపల్లి సమీపంలోని మేళ్లచెరువును మిడ్ డిండి రిజర్వాయర్‌గా 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు. మిడ్ డిండి నుంచి 12.75 కిలోమీటర్ల సొరంగం ద్వారా పంప్‌హౌస్‌కు నీటిని విడుదల చేసి, అక్కడి నుంచి 560 మీటర్ల పొడవు, మూడుమీటర్ల వ్యాసార్థం కలిగిన ఆరు పైపుల ద్వారా 134 మీటర్ల ఎత్తు నుంచి అప్పర్ డిండికి సరఫరా చేస్తారు. ప్రస్తుత డిండి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 7.2 టీఎంసీలకు పెంచుతారు. మధ్య డిండి రిజర్వాయర్ నుంచి .7 కిలోమీటర్ల పొడవు కాల్వలు తవ్వుతారు. ఈ కాలువకు మధ్యలో కాసారం, దేవరకొండ, సామలపల్లి గ్రామాల వద్ద 7 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇవేగాక మైనంపల్లి, ఉప్పువాగు, నాంపల్లి, ఇర్విన్ వద్ద కూడా రిజర్వాయర్లు ఏర్పాటు- చేస్తారు. మిడ్ డిండి ద్వారా డిండి, దేవరకొండ, చందంపేట, గుర్రంపోడ్, ఉప్పువాగు, నాంపల్లి, మునుగోడు, చండూరు, కనగల్లు, నల్గొండ మండలాలలో సుమా రు 90,500 ఎకరాలు, అచ్చంపేట మండలంలో 1000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నల్గొండ జిల్లాలో పశ్చిమ భాగంగా ఉన్న దేవరకొండ, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాల్లో 14 కరువు పీడిత మండలాలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఐదు మండలాల్లో సాగు, తాగునీరు అందించే ఈ పథకానికి ప్రణాళిక చేశారు.

# తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా, రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం. ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.

# చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు

తెస్తున్నారో సదరు నిర్మాణ సంస్థ యజమానిపై కూడా క్రిమినల్ కేసులు పెడతామన్నారు. శిఖం భూముల్లో కూడా మట్టి నింపరాదని సూచించారు. హైడ్రా పోలీసు స్టేషన్ కూడా అందుబాటు-లోకి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా చెరువుల్లో మట్టిపోస్తున్నట్లు- గమనిస్తే హైడ్రా ఫోన్ నెంబర్ 9000113667తో పాటు- ఎక్స్ అకౌంట్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. చెరువులో మట్టి పోస్తున్న లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, మట్టిని సర్దుతున్న జేసీబీల వీడియోలను కూడా హైడ్రాకు పంపించాలని సూచించారు. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో పాటు- కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ ఇందులో భాగం కావాలని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న గౌరవ శాసన సభ్యులు & రాష్ట్ర పియుసి చైర్మన్ శ్రీ కూన రవి కుమార్




**ఆమదాలవలస ఆకాంక్ష:** మున్సిపాలిటీ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలు ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు అంత మంచి ఆరోగ్యం వస్తుందని అనారోగ్యానికి వివిధ జబ్బులకి కారణ%శీ% పరిసరాలు అపరిశుభ్రతే కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్య%శీ% మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత విద్యాసాగర్ మున్సిపల్ కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్ మున్సిపల్ సిబ్బంది మరియు శానిటేషన్ సిబ్బంది, కూటమి ముఖ్య నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లిపరామర్శ పాల్గొన్న ఎచ్చెర్ల నియోజకవర్గ వైసిపి నాయకులు పిన్నింటి సాయికుమార్



**తేది 17-05-25 శనివారం ఆకాంక్ష :** రణస్థలం మండలం గిడిజల పేట గ్రామం లో ఇటీవలే మరణించిన వైసీపీ కార్యకర్తలు కాళ్ళ చంద్రరావు, గాదిపల్లి అచ్చయ్య, పుట్టపు అప్పలనరసమ్మ వారి కుటుంబసభ్యులు ను పరామర్శించిన లిఎచ్చెర్ల నియోజకవర్గం వైసీపీ నాయకులు పిన్నింటి సాయి కుమార్ ఈ కార్యక్రమం లో వేల్పురాయి ఎంపీటీసీ ప్రతినిధి గురాణ ప్రసాదరావు గారు, కళ్ళ సన్యాసిరావు గారు, పప్పల త్రినాధ రావు గారు, కళ్ళ రాజు గారు,గిరిజాల కృష్ణ గారు ,కొండపల్లి పెంటన్నాడు గారు ,పుట్టపు సత్యారావు గారు ,జి సురేష్ గారు, జి అప్పలనాయుడు గారు, జానకి గారు, ఎల్ సూర్య రావు,గిడిజల సురేష్, రెడ్డి శీను, గారు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు:అనంతలో తిరంగా ర్యాలీ

ఎస్పీ జగదీష్ ,మాజీ సైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా చాటామన్నారు. ఉగ్రవాదం పేరుతో దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రలు, కుతంత్రాలు దేశాన్ని ఏమీ చేయలేవన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశ సైన్యం శక్తి ఏంటన్నది యావత్ దేశానికి తెలిసిందన్నారు. పెహల్గాంలో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీస్తే.. మన సైనికులు కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడులు చేశారన్నారు. గుంటూరులో ఆపరేషన్ సింధూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి భారీగా హాజరైన ప్రజలు.. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హట్సాఫ్ అని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యం అని పెమ్మసాని చెప్పుకొచ్చారు.

# సిఎంతో నోబెల్ గ్రహీత అభిజిత్ భేటీ



ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆయనకు వివరించారు. తెలంగాణకు సంబంధించిన విశిష్టతను, ఇక్కడున్న అనుకూలతలను ప్రపంచమంతటా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతుల సాధికారత, యువతకు ఉద్యోగాలతో పాటు స్కిల్ డెవలప్మెంట్ దిశగా ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యలను ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు- చేయనున్న తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డులో భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిజిత్ బెనర్జీని ఆహ్వానించారు. భవిష్యత్తు విజన్ రూపకల్పనలో ఇతర ప్రముఖులతో పాటు- తమ అనుభవాలను పంచుకోవాలని కోరారు. గొప్ప విజన్ తో ముందుకు సాగుతున్నారని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు బోర్డులో చేరడానికి సమ్మతించారు. పోలీస్, మున్సిపల్ శాఖల్లో ట్రాన్స్జెండర్ల నియామకం, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్ గా అభివృద్ధి చేసే ప్రణాళికను ఎంచుకోవటం, స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అద్దం పట్టిందని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రిని అభినందించారు. భారత్ ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. అత్యాధునిక సాంకేతికత, సోషల్ మీడియా, మార్కెటింగ్ నైపుణ్యాలతో వారిని వృద్ధి చేయాలన్నారు.

# త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు




ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం - టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశిరచారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా -టె-ండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు-కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్ధిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు. ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.

# మువ్వన్నెల జెండాలు ఆకాశమే హద్దుగా

**అమరావతి :** ఈ ఆపరేషన్ సింధూరకు యావత్ దేశ ప్రజలు కులాలకు, మతాలకు ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా దేశానికి గొప్పగా మద్దతిచ్చి అండగా నిలబడ్డారని దేశ రక్షణ, దేశాన్ని అన్నింట అగ్రగామిగా నిలపలనే తన ధ్యేయంగా నిరంతనం శ్రమిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారికి , భారత సైన్యానికి అండగా ఉంటాం మీరు తీసుకునే ఏ నిర్ణయానికైనా నిలుస్తాం , మద్దతుగా ఉంటామని ముక్తకంఠంతో నిలిచారని తద్వారా ఆపరేషన్ సింధూర్ లో పాకిస్తాన్ కు మన ధైర్యం, దమ్ము , దెబ్బ, బలం ఏంటో , ఎంతో చూపించి ప్రపంచ దేశాలుకు కూడా 2014 ముందు భారత్ ఏంటో 2014 తరువాత ప్రధానిగా నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారతదేశం ఎంత ఎదిగిందో, వారి మీద కెళ్తే ఎలా నిజాయితీగా నిర్భయంగా వారు చేసే పోరాటం ఎలా ఉంటుందో





తెలిసొచ్చిందని ఆవిధంగా భారత ప్రభుత్వం , త్రివిధ దళాలు ఘన విజయం సాధించారని ఆపరేషన్ సింధూర్ ఘనవిజయం సాధించిన సందర్భంగా భారత ప్రభుత్వానికి , ప్రధాని నరేంద్ర మోదీ గారికి, యావత్తు త్రివిధ దళాలకు సెల్యూట్ చేసూ దేశవ్యాప్తంగా నిన్న నిర్వహించిన “తిరంగా యాత్ర ర్యాలీలు” లలో మువ్వన్నెల జెండాలు ఆకాశమే హద్దుగా ఎగిరాయని భారతీయులందరూ కులాలకు మతాలకు పార్టీలకతీతంగా నిన్న అద్భుత రీతిలో తిరంగా యాత్రను విజయవంతం చేశారని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి గారు, అన్ని వర్గాల ప్రజానీకం, గౌరవ మంత్రులు , ప్రజాప్రతినిధులు విజయవాడలో ఘనంగా ఈ యాత్ర ర్యాలీ నిర్వహించారని అలాగే రాష్ట్రవ్యాప్తంగా గౌరవ మంత్రులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అన్ని వర్గాల ప్రజలు , అలాగే శ్రీకాకుళం జిల్లా ప్రధాన కేంద్రం నగరంలో కూటమి పార్టీలు, దేశం కోసం సేవలు అందించిన మాజీ సైనికులు, స్వచ్ఛంద సేవా సంస్థ లు, యువత, మహిళలు, విద్యార్థులు , పాత్రికేయులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేశారని నగరంలో తిరంగా యాత్ర కు అన్ని విధాలుగా విజయవంతానికి సహకరించిన రాష్ట్ర సీనియర్ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు గారికి, కేంద్ర విమానయాన శాఖ

# ఉమ్మడి కుటుంబముంటే కలదు సుఖం

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, పొన్నాడ రవికుమార్.

**(శ్రీకాకుళం - ఆకాంక్ష)** ఉమ్మడి కుటుంబముంటే కలదు సుఖమని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పొన్నాడ. రవి కుమార్ అన్నారు. ఉమ్మడి కుటుంబం భారతీయ సంస్కృతికి ప్రతిబింబమని, అంతరించిపోతున్న మానవీయ సంబంధాలను పునరుద్ధరించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఇతివృత్తంతో ప్రతి కుటుంబానికి ఒక చరిత్ర ఉంటుందని, ఆహిందూ వారసత్వ వ్యవస్థ అయిన ఉమ్మడి కుటుంబం వర్ధిల్లాలని తెలిపారు. ఒకానొకప్పుడు ప్రజలంతా సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యుల సహకారంతో కలసి, మెలసి ఉండేవారని గుర్తు చేశారు. నగరంలో స్థానిక పెద్దబారాటం వీధిలో నివాసముంటున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబెర్ బరాటం.లక్ష్మణ రావు నాటి రోజులను గుర్తు తెస్తున్నారని, నేటి తరానికి ఆదర్శంగా నిలిచిన ఉమ్మడి కుటుంబమని కొనియాడారు. ఈ సందర్భంగా బరాటం.లక్ష్మణ రావు ఉమ్మడి కుటుంబ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వైస్ చైర్మన్



నటుకుల మోహన్, సభ్యులు టెక్కం. రామ్ గోపాల్ లతో కలసి, బరాటం.లక్ష్మణ రావు ఇరవై ఆరు మంది కుటుంబ సభ్యులను కండువాలతో ఘనంగా సత్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో బరాటం శ్రీరామ్మూర్తి, చైతన్య, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా రామిల్ల శ్రీనివాస్



**రామకృష్ణాపూర్ మే 17 (ఆకాంక్ష)** రామకృష్ణాపూర్ పట్టణంలోని క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ 259/19 నూతన అధ్యక్షులుగా రామిళ్ళ శ్రీనివాస్ ను ఎన్నుకున్నారని శనివారం ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు అన్నారు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల వల్ల గతం లోని అధ్యక్షుడిని తొలగించిన విషయం దృష్ట్యా నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారని తెలిపారు. ఈ మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాలు, ప్రభుత్వ అధికారులు, పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పరికిపండ్ల రాజు, ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్ ప్రచార కార్యదర్శి రామిడి సాయిసృజన్, సంయుక్త కార్యదర్శి పోలుదాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.


# కీ,,శే,,వేముల శంకర్ రెడ్డికి ఘన నివాళులు

## శ్రద్ధాంజలి ఘటించిన పలువురు ప్రముఖులు,రాజకీయ నేతలు



**మేడిపల్లి,ఆకాంక్ష:** కీర్తిశేషులు వేముల శంకర్ రెడ్డి దశదినకర్మ నాగిరెడ్డిపల్లి జె జె ఆర్ పంక్సన్ హాలులో జరిగింది.ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ మాజీ కార్పొరేటర్ అనంతరెడ్డి,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు)రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి,డాక్టర్ మోతిలాల్,మల్లారెడ్డి,శేఖర్ రెడ్డి,లక్ష్మి కాంత్ రెడ్డి,కృష్ణారెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి, సంగారెడ్డి,ఉప్పల్ డిపో సాయి కృష్ణ ఎలక్ట్రికల్స్ అనంతల వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొని కీర్తిశేషులు వేముల శంకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళు లర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఆకాంక్ష, మే 17 (ఇబ్రహీంపట్నం ప్రతినిధి):** విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారం సబ్ స్టేషన్ పరిధిలోని 11 కె వి నేర్రపల్లి ఫీడర్ మీద లైన్లకు తాకే చెట్టు కొమ్మలను తొలగించబడును ఉదయం 10:00 గంటల నుండి 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండును. కావున ఈ పరిధిలోని పౌల్ట్రీ ఫామ్స్, నేర్రపల్లి వినియోగదారులు సహకరి%శీ%చగ లరని ఇబ్రహీంపట్నం విద్యుత్ ఏ ఈ కోరారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలో ఆగని దోపిడి



**ఆకాంక్ష, మే 17, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:** నారాయణ పేట జిల్లాలో ప్రభుత్వ అధికారుల అండతో ఒండ్రు మట్టి,ఇసుక మాఫియా దోపిడీలు ఆగడం లేదని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒండ్రు మట్టి పేరుతో ధన్వాడ పెద్ద చెరువును బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. పేరుకు మాత్రం అనుమతులు తీసుకొని లెక్కలేనంత ఒండ్రు మట్టి తరలించి కోట్ల రూపాయలు ప్రభుత్వ సంపదను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ సంపదను కాపాడాల్సిన అధికారులు మాత్రం అధికార కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలుగా పని చేస్తున్నారని విమర్శించారు.ప్రజా పాలన పేరుతో దోపిడీ చేస్తున్న కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠం తప్పదన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని,తక్షణమే జిల్లా అధికార యంత్రాంగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రతీ ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలి.



**మెదక్ జిల్లా, మే 17, (ఆకాంక్ష):** ప్రతీ ఒక్కరు దైవ చింతన అలవర్చుకొని ప్రతి నిత్యం దేవుని పూజించాలని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. శనివారం నాగసాన్ పల్లిలో గల శ్రీ ఉమా కేదారేశ్వర దేవాలయంలో ప్రతీనెల జరిగే పూజా కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారు మాట్లాడుతూ... భగవంతుడు సేవే మాధవసేవ అన్నారు. ప్రతినిత్యం ప్రతి ఇంట్లో నిత్యం పూజలు చేయడం మనశ్శాంతి ఉంటుందన్నారు. ఆభగవంతుడి కృప అందరిపై ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దిమ్మయ్యగారి భూమయ్య దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, శ్యామ్ సుందర్ శర్మ, రామ్ శర్మ, నర్సింలు గుప్తా, ఇంద్రసేనారెడ్డి, ఎర్రం రవీందర్ గుప్తా, ప్రసాద్, నర్సింలు గౌడ్, బెజగం రవీందర్ గుప్తా, భూషణం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, ఏరువులు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.




**వికారాబాద్, మే 17, (ఆకాంక్ష):** నకిలీ విత్తనాలు, ఏరువులు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వానకాల పంటల సంసిద్ధతపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా విత్తనాలు, ఎరువుల సరఫరా, లభ్యత, టాస్క్ ఫోర్స్, అంతర్గత బృందాలు, నకిలీ విత్తనాల నిరోధన, నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలీ విత్తనాలను అరికట్టడంలో ఎలాంటి ఒత్తిడీలకు లొంగకుండా తమ విధులను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా సరిహద్దుల్లో కూడా టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని దీనికి అనుగుణంగా వ్యవసాయ రంగం వృద్ధిలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 538 ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాలను ఎప్పటికపుడు అధికారులు తనిఖీలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. విత్తనాల నాణ్యతను పరిశీలించాలని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ... నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై పిడి చట్టమును ప్రయోగించి చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు పంటలు కోల్పోవడంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని, రైతులను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలిపారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారిపై వెంటనే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు.ఈసమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, వ్యవసాయ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవిన్యూ చట్టం రైతులకు ఉపయోగం.

## రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి.




**మెదక్ జిల్లా, మే 17, (ఆకాంక్ష):** సీఎం రేవంత్ రెడ్డి , రెవెన్యూ మంత్రిగా తాను మా స్వార్థం కోసం ఈ చట్టాన్ని తీసుకురా లేదన్నారు.రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా చిలిపిచెడు మండలంలోని శీలం పల్లి రైతు వేదిక వద్ద భూభారతి చట్టం సదస్సు జరిగింది. ఈసమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర పిసిరిస్ట్ చైర్మన్ మెట్టు సాయి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ముఖ్యమైన అంశాలను తీసుకుని వేలాదిమంది అభిప్రాయాలను తీసుకొని చట్టాన్ని తెచ్చామన్నారు. భూ భారతి రెవిన్యూ చట్టం రైతులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఆనాడు ధరణి చట్టాన్ని తీసుకొచ్చారు కానీ సమస్యలు వస్తే దాన్ని పరిష్కరించే మార్గం చూపు లేదన్నారు. దాని కారణంగా భూములున్న ఆసాములు ఇబ్బంది పడ్డారని తెలిపారు. రైతుల భూ సమస్యలు గుర్తించే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మనిషికి ఆధార్ ఎలా ఉంటుందో అదే విధంగా భూదాన్ను కూడా ఈ చట్టంలో పెట్టడం జరిగిందన్నారు. ఎక్కువగా భూములకు బౌండరీ లేకపోవడం మ్యాప్ లేకపోవడం వల్ల భూ సమస్యలు తలెత్తాయన్నారు. రాష్ట్రంలో సుమారు 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను భూభారతి చట్టం కోసం నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జూన్ రెండో తారీఖు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైని సర్వేయర్లని నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు.. ప్రతి మండలము యూనిట్ చేసి సర్వేలను ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చూస్తామన్నారు ఇప్పటివరకు ప్రభుత్వం తరఫున 256 మంది సర్వేయర్లు ఉన్నారని మరో వెయ్యి మంది సర్వేయర్లు ఉండే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,మెదక్ ఆర్డిఓ రమాదేవి, నరసాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి. నర్సాపూర్ తాసిల్దార్లు శ్రీనివాస్, ఆంజనేయులు, సహదేవ్, ఆర్ఐ లు శ్రీహరి, సునీల్ సింగ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.




# ఏక తాటిపైకి వచ్చిన సీఎస్కే గ్రీన్ విల్లాస్

## గుర్తింపు లేనీ కమిటీకి వెల్ఫేర్ అసోసియేషన్ కు ఎలాంటి సంబంధం లేదు

- సీఎస్కె గ్రీన్ విల్లాస్ అధ్యక్షుడుగా శ్రీనివాస్ రెడ్డి
- జనరల్ సెక్రటరీగా సోమశేఖర్
- సీఎస్కే విల్లాస్ అసోసియేషన్ ఏకగ్రీవం
- ఎన్నికల అధికారి స్పష్టీకరణ



**షాద్ నగర్, మే 17( ఆకాంక్ష ప్రతినిధి):** షాద్ నగర్ పట్టణంలోని సీఎస్కే గ్రీన్ విల్లాస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా అప్పి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అదేవిధంగా జనరల్ సెక్రటరీగా సోమశేఖర్ ఎన్నుకున్నట్లు సీఎస్కే గ్రీన్ విల్లాస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సీఎస్కే ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్లను ఆహ్వానించిన క్రమంలో జమృత్ ప్యానెల్ కు వ్యతిరేకంగా ఎలాంటి నామినేషన్లు రాలేదని దీంతో అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. సీఎస్కే గ్రీన్ విల్లాస్ లో వెల్ఫేర్ అసోసియేషన్కు ఎలాంటి పోటీ లేని కారణంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. సీఎస్కే గ్రీన్ విల్లాస్ లో అసోసియేషన్ గా చెప్పబడుతున్న వారికి దీనికి ఎలాంటి సంబంధం లేదని అధికారికంగా ఈ అసోసియేషన్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. అధ్యక్షుడిగా అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రటరీగా సోమశేఖం కోశాధికారిగా సాదత్, ఎలక్షన్ కమిటీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి రమేష్ బాబు సాయిబాబు రసూల్ గులాం తదితరులు ఎన్నిక ప్రక్రియలో పాల్గొన్నారు.

### గ్రీన్ విల్లాస్ అభివృద్ధికి కృషి

సీఎస్కే గ్రీన్ విల్లాస్ అభివృద్ధికి శత్రువు లేకుండా కృషి చేస్తానని అధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ తదితరులు తెలిపారు. సీఎస్కే గ్రీన్ విల్లాస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున అధికారికంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. జమ్రుద్ ఖాన్ ప్యానెల్ లో ఈకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. సీఎస్కే లో అధికారికంగా ఏర్పాటుచేసిన ఈ కమిటీ పనిచేస్తుందని తెలిపారు.

### అభినందనలు తెలిపిన జమ్రుత్ ఖాన్

సీఎస్కే గ్రీన్ విలాస్ నూతన కమిటీ అధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సోమశేఖర్ తదితర కమిటీ సభ్యులకు స్థానిక నేత జమృత్ ఖాన్, మాజీ కౌన్సిలర్ శ్రావణి తదితరులు అభినందనలు తెలిపారు. సీఎస్కే విల్లాస్ అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన వారు పూర్తిస్థాయిలో అభివృద్ధి కృషి చేయాలని వారు సూచించారు. ఎంతో చక్కగా ఏకతాటిపైకి వచ్చి మెజార్టీ స్థాయిలో అధికారికంగా కమిటీని ఏర్పాటు చేసుకోవడం శుభసూచకమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ సహాయ సహకారాలు అసోసియేషన్ ద్వారా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ముంతాజ్ బేగం, మాజీ అధ్యక్షులు అబ్దుల్ రంజామి, మాజీ అధ్యక్షులు యూసుఫ్ బామాస్, మాజీ కౌన్సిలర్ శ్రావణి, జమ్రుద్ ఖాన్, బ్రహ్మారెడ్డి, కృష్ణ, వరప్రసాద్, ఏం కేసింగ్, శ్రీనివాస్, రంజిత్, సుధాకర్ రెడ్డి, శ్రీశైల, ప్రభాకర్ రెడ్డి, సుభాష్ కుమార్, బాలు, వేణు, షాకిబ్, ఇఫ్తాకర్, రాజా, యూనిస్, ఇమ్రాన్, సుబ్రహ్మణ్యం, జావేద్, చల్మారెడ్డి, ఉపేంద్ర, రాజసింగ్, రాజేష్ శర్మ, కిషోర్ షా, అఫ్జల్ ఆనంద్ కుమార్, మల్లేశ్వరరావు, ఉమాకాంత్, శ్రీరామమూర్తి, గోపాల్ రెడ్డి, కన్నప్రసాద్, షేక్ నయుం పాషా, గోపాలకృష్ణ, భగవాన్, రాధాకృష్ణ, మురళి, జనార్దన్ రెడ్డి అలీమ్ భాష ఇబ్రహీం, శ్యామ్ కుట్టి, రాజేష్ ఉపాధ్యాయ, నాసర్, ఆరిఫ్, డాక్టర్ దిలీప్ చంద్ర, డాక్టర్ వెంకటరత్నం, వెంకటరమణ, చంద్రశేఖర్, అసత్, డాక్టర్ కల్పనా రెడ్డి, శ్రీ తేజ్, డాక్టర్ ప్రశాంత్ కుమార్ తదితరులు హాజరయ్యారు.







# ధరణి వల్ల నిద్రలేని రాత్రులు గడిపిన రైతులు.

## రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

- భూ భారతి ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం.
- పట్టాదారు పాసు పుస్తకంలో భూకమతాల మ్యాపుల ముద్రణ.

**ఆకాంక్ష, మే 17, (సంగారెడ్డి జిల్లా ప్రతినిధి):** ధరణి వల్ల రైతులు నిద్రలేని రాత్రులు గడిపారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల కేంద్రంలో భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ పై రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, ఎంపి సురేష్ శెట్కార్, నారాయణ్ ఖెడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి , టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ ఎంఎ ఫహీం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఆనాడు ధరణి చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ సమస్యలు వస్తే దాన్ని పరిష్కరించే మార్గం చూప లేదన్నారు దానికి కారణంగా భూములున్న ఆసాములు ఇబ్బంది పడ్డారని తెలిపారు. రైతుల భూ సమస్యలు గుర్తించే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మనిషికి ఆధార్ ఎలా ఉంటుందో అదే విధంగా భూదాన్ ను కూడా ఈ చట్టంలో పెట్టడం జరిగిందన్నారు. ఎక్కువగా భూములకు బౌండరీ లేకపోవడం మ్యాప్ లేకపోవడం వల్ల భూ సమస్యలు తలెత్తాయన్నారు. భూభారతి చట్టంలో సర్వే చేసి మ్యాపులు ఇచ్చి పాస్ బుక్ లో అప్లోడ్ చేస్తే శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సర్వే నంబర్ కి గాని ఆ ఖాతాకి గాని భవిష్యత్తులో ఎప్పుడు ఇబ్బందులు రావనిఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ టైం లోనే భూములకు సర్వే మ్యాప్ రిజిస్ట్రేషన్ తో పాటు మీ పాస్ బుక్ లో కానీ మీ డాక్యుమెంట్ లో కానీ అప్లోడ్ చేసే కార్యక్రమాన్ని ఈ చట్టంలో ప్రవేశపెట్టనున్న అని తెలిపారు.. భూభారతి చట్టంలో రైతులకు డాక్యుమెంట్ సాఫ్ట్ కాపీ తో పాటు హార్డ్ కాటు కూడా అందించి జమాబంది కార్యక్రమాన్ని కచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు. భూభారతి కోసం నాలుగు పైలెట్ మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ మండలాల్లో వచ్చిన దరఖాస్తుల్లో సాదా బైనామ కాకుండా మిగతా అంశాలన్నిటిని జూన్ రెండు నాడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఫారెస్టు రెవెన్యూ దేవాలయాలకు సంబంధించిన కొన్ని భూతాగాదాలున్న మాట వాస్తవమని భూ సమస్యలు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ ప్రత్యక్షంగా సర్వే చేసి శాశ్వతంగా ఆ భూ సమస్యలకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు సూచన చేశారు. రాష్ట్రంలో 32 మండలాలు భూభారత్ చట్టం తీసుకొచ్చామని జూన్ రెండున దాని ఫలితాలు ప్రజలకు అందుతాయి అన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు...ఆనాటి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా 10,956 వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు దాని వలన గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో నివసించే భూములు ఉన్న రైతులు రెవెన్యూ అధికారులు ఇబ్బంది గురయ్యారు అన్నారు. ప్రజల కోరిక మేరకు జూన్ రెండో తారీఖున 10,956 రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా... మాట్లాడుతూ తెలంగాణ అంటేనే భూ పోరాటాల చరిత్ర అని, దున్నేవాడిదే భూమి అనే పదాన్ని చాలా సంవత్సరాలుగా వింటూనే ఉన్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నూతన చట్టాన్ని తీసుకొచ్చి పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసిందన్నారు.

# ఆరు సంవత్సరాల క్రితం తప్పిపోయిన యువకుడిని తల్లిదండ్రులకు అప్పగింత.

## కుల మతాలకు అతీతంగా మానవత్వం చాటుకున్న కొత్తూరు మున్సిపల్ చెందిన పత్రిక విలేఖరి ఎండి అజీమ్.

- మతిస్థిమితం లేక కొత్తూరులో పిచ్చోడిలా తిరుగుతున్న యువకుడు.
- ఓపికతో వివరాలు అడిగి భోజనం పెట్టాం.
- అతి కష్టంతో తల్లి తండ్రి ఫోన్ నెంబర్ తెలుసుకొన్నాం .
- కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు.
- పెద్ద మనసుతో ఓ అభాగ్యుని తల్లిదండ్రుల చెంతకు చేర్చాం.





**కొత్తూరు, మే 17, (ఆకాంక్ష ప్రతినిధి):** కొత్తూరు మున్సిపాలిటీలోని చౌరస్తాలో హొటల్ ఎదురుగా బట్టలు లేకుండా నెల రోజుల నుండి భిక్షాటన చేస్తూ ఇచ్చింది తింటూ పొట్ట నింపుకుంటున్న ఓ అభాగ్యుడు. తప్పిపోయి మతిసిమితం లేక పిచ్చోడిలా తిరుగుతున్నాడు. ఇతనిని గమనించి ఆప్యాయంగా పలకరించి మతిస్థిమితం లేక పిచ్చోడిలా తిట్టిన రాళ్లతో కొట్టిన నెలల తరబడి స్నానం చేయక అతని వద్ద కంపు కొడుతున్న అతి కష్టంగా వివరాలు అడగగా తన గ్రామం పేరు తెలిపాడు. గ్రామం పేరు సహాయంతో చాకిచక్యంగా అక్కడి పోలీస్ స్టేషన్ కు వివరాలు తెలిపాడు. అతని ఫోటోను ఫేస్బుక్ లో షేర్ చేయడం జరిగింది. అక్కడి పోలీసులు గ్రామ సర్పంచ్ నెంబర్ ఇవ్వడం జరిగింది. గ్రామ సర్పంచ్ హుటా హుటిన అతని తల్లిదండ్రులకు తెలపడంతో వెంటనే ఫోన్ చేసి మాట్లాడడం జరిగింది. అతని పూర్తి వివరాలు బీహార్ రాష్ట్రానికి చెందిన సునీల్ కుమార్ గా తెలిపారు. గత ఆరు సంవత్సరాల క్రితం కూలి పనికి వలస తమిళనాడుకు వచ్చాడని ఎక్కడ ఉద్యోగం దొరకక లేదా ఎవరైనా కొట్టి మొబైల్ మరియు అతని ప్యాకెట్ లాక్కోవచ్చని తండ్రి తెలిపాడు. అతనిని చాలా చోట్ల వెతుకుతున్నామని ప్రస్తుతం హైదరాబాద్ లో జీడిమెట్ల వైపు కుటుంబ సభ్యులు వెతుకుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విలేఖరి ఎండి అజీమ్ మాట్లాడుతూ మనుషుల్లో మానవత్వం ఉండాలి కానీ కులాలలో ఏముందని ఆయన అన్నారు . ఇలాంటి మతిస్థిమితం లేని వారికి ప్రతి ఒక్కరూ మనకు తోచినంత సహాయం చేసి కడుపునిండా అన్నం పెట్టి ఆప్యాయంగా పలకరించాలి ఎందుకనగా ఏదో సమస్యతో కష్టాలు ఎదుర్కొంటారు వారికి కూడా కుటుంబం ఉంటుందని ఆయన అన్నాడు. పత్రిక విలేకరి ఎండి అజీమ్ ను సునీల్ కుమార్ కుటుంబ సభ్యులు ఆనందంతో ప్రశంసాలు కురిపించారు, అతనిని పట్టుకొని కన్నీరు మున్నిరయ్యారు. ఇంకా సమాజంలో మీలాంటి మనసున్న మహారాజులు ఉన్నారని బోరున ఏడ్చేశారు.

# రామగుండంలో ప్రణాళిక బద్ధంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు

**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** రామగుండం నగరంలో అభివృద్ధి , మౌళిక వసతుల కల్పన ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నదని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు రూ.50.50 లక్షలతో పలు పార్కుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ అరుణశ్రీ తో కలిసి ఆయన 26 వ డివిజన్ దుర్గానగర్ పార్క్ వద్ద శిలా ఫలకం ఆవిష్కరించి శనివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగరాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఒక ముఖ్య నగరం గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఏడాదికాలంలో నగరంలో సుమారు రూ.59 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి కాగా మరో రూ 100 కోట్ల పనులు వివిధ దశల్లో కొనసాగతున్నాయని అన్నారు. రూ 250 కోట్లతో ఎస్ టి పి లు నిర్మించడం జరుగుతున్నదని అన్నారు. సింగరేణి సంస్థ ద్వారా కూడా దాదాపు రూ 110 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. రూ 45 వేల కోట్ల విలువైన విద్యుత్ తదితర ప్రాజెక్టులు తీసుకురావడం జరిగిందని అన్నారు. నిర్లక్ష్యానికి గురయిన నగరాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. ఏ ఒక్క నగర వాసి ఈ ప్రాంతం విడిచి వలస ఫోకూడదనే లక్ష్యంతో పునర్నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. అదనపు కలెక్టర్ , నగర పాలక సంస్థ కమీషనర్ అరుణశ్రీ మాట్లాడుతూ ప్రజల మానసికోల్లాసం,ఆహ్లాదం కొరకు దుర్గా నగర్ తో పాటు నగరంలోని ఏడు పార్కుల్లో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పార్కుల నిర్వహణ పాటు మరుగు దొడ్ల తదితర సౌకర్యాలు కల్పించే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్, డి ఇ షాబాజ్, ఎ ఇ తేజస్విని , సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, దాసరి ఉమాదేవి సాంబమూర్తి, దుర్గానగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వర్ రావు, నారాయణ, కాలనీ వాసులు బుచ్చిరెడ్డి , రవీందర్ రెడ్డి, దామోదరాచార్యులు, పి.శ్రీనివాస్, స్వామి గౌడ్ , దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు పంపిణీ




**రామకృష్ణాపూర్ మే 17 (ఆకాంక్ష):** రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కమిశెట్టి కిరణ్ కుమార్ అను సింగరేణి ఉద్యోగి కాసిపేట 2గనిలో పనిచేసేవాడు. ఇటీవల అతను రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మృతుడి కుటుంబానికి రామకృష్ణాపూర్ ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రితేష్ కుమార్ గుప్తా, ఆర్బిఓ సి వి ఈ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ మూర్తి కలిసి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ గుగులోత్ గోపాల్, బ్యాంకు స్టాఫ్ సిబ్బంది ప్రశాంత్, రామ కార్తీక్, వెంకటేష్, రాజేంద్రప్రసాద్, చందు, రమాదేవి పాల్గొన్నారు.

# దశ దినకర్మ కార్యక్రమం పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.



**ఆకాంక్ష, మే 17, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :** మిడ్జిల్ లో కీ.శే.మారేపల్లి అంజయ్య దశదిన కర్మ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య, మాజీ ఎంపిటిసి సంపత్ కుమార్, సాయిలు, మల్లికార్జున్ రెడ్డి, ఎండి జహీర్, గంజి శేఖర్, గంజి కృష్ణ, కోట్ల ఆంజనేయులు, కొందరు ప్రముఖులతో కలిసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఇదేనా ఇందిరమ్మ రాజ్యం. ఇదేనా ప్రజా పాలన.



**ఆకాంక్ష, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన అందాల పోటీల్లో ముఖ్యమంత్రి మునిగితేలుతుంటే.. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి పడిగాపులు పడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తీవ్రంగా ఖండించారు. ఈరాష్ట్రంలో ప్రభుత్వం ఉందా ? లేదా అనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డికి సోయి ఉంటే.. కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతుల కష్టాలు తీర్చాలన్నారు. లేకపోతే కట్టలు తెంచుకునే అన్నదాతల ఆగ్రహానికి ఈ కాంగ్రెస్ సర్కారు కొట్టుకుపోతుందని హెచ్చరించారు.

# రైతులపై గొట్టిముక్కల ముసలి కన్నీరు...




**పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :** రైతులపై గొట్టిముక్కల ముసలి కన్నీరు కారుస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరె సంతోష్ విమర్శించారు. ఈ సందర్భంగా శనివారం అప్పన్నపేట గ్రామంలో రైతులు, కాంగ్రెస్ నాయకుల తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గొట్టిముక్కల సురేష్ రెడ్డి రైతులకు బోనస్ ఎందుకు అని అంటూనే రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని,కొనుగోలు కేంద్రాల వద్ద కు వస్తే రైతులు ఉరికించి కొడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే విజయరమణారావు పైన చేసిన అసత్యపు ఆరోపణలు నిరూపించకపోతే గుండు గీస్తామని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితువు పలికారు.

# సింగరేణిలో వసూల్ రాజాపై కొసాగుతున్న విచారణ....?

**గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) :** సింగరేణిలో కార్మికుల నుండి గై హాజరు పేరుతో గత కొంత కాలంగా ఒకానొక గనిలో పని చేస్తున్న ఓ అధికారి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారంటూ "ఆకాంక్ష దినపత్రిక'లో ఈ నెల 14 వ తేదీన "సింగరేణిలో వసూల్ రాజా" అనే శీర్షికతో కథనం ప్రచురితం కావడంతో సింగరేణి వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. అయితే దీనిపై ఇప్పటికే ఉన్నతాధికారులు విచారణ చెప్పటినట్లు తెలుస్తోంది. అయితే అధికారులు సోదాలు నిర్వహించిన సమయంలో సదురు వసూల్ రాజాకు సంబందించిన పర్సనల్ కంప్యూటర్, సిపియు, మానిటర్ ఉండటాన్ని గనిపై అధికారులు గుర్తించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇందులో భాగంగానే అధికారులకు అవాక్కయ్యే విషయాలు వెలుగులోకి వచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. సదురు అధికారికి వ్యక్తిగత కంప్యూటర్ లో సింగరేణికి సంబందించిన వివరాలు ఉండటం ఆశ్చర్యానికి దారి తీసినట్లు ప్రచారం జరుగుతుంది. సింగరేణి నిబంధనలు ఉల్లంఘించి సొంత కంప్యూటర్ లో కంపెనీ వివరాలు ఎలా నమోదు చేసుకున్నారో అర్థం కానీ పరిస్థితి నెలకొంటుంది. ఇలా కంపెనీ వివరాలు తన సొంత కంప్యూటర్ లో పెట్టుకోవడం వాళ్ళ ఏదయినా సమాచారం బయటకి వెళ్తే ఎవరు బాధ్యత వహిస్తారు అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే సదురు అవినీతి ఆరోపణలు వస్తున్న అధికారిపై చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఏదయినా ప్రమాదం పొంచి ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎప్పటికైనా దీనిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే..

# నిధులు దుర్వినియోగం చేసిన వారిపై తీసుకోవాలి



**మంథని (ఆకాంక్ష న్యూస్ ) :** గోపాల్పూర్ గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గోపాలపురం మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచి చందు రాజమల్లు ఒక ప్రకటనలో కోరారు. మంథని మండలం గోపాల్పూర్ గ్రామపంచాయతీలో అనేక అక్రమాలు అవినీతి పాల్పడి నిధులు దుర్వినియోగం జరిగిందని 2023 డిసెంబర్ 23న జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశామన్నారు. సుమారు 12 నెలలు నుండి జిల్లా పంచాయతీ అధికారి పెద్దపెల్లి కాలయాపన చేశారన్నారు. డిఎల్పిఓ గత సంవత్సరం డిసెంబర్ 3న విచారణ చేపట్టి నిధులు దుర్వినియోగం జరిగాయని జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక సమర్పించార న్నారు. కార్యదర్శులు 2019 నుంచి 2023 వరకు అక్రమాలకు పాల్పడి సుమారు రూ. 52.44 లక్షలు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. అవినీతి అక్రమానికి పాల్పడిన పంచాయతీ కార్యదర్శులలో ఒకరిపై మాత్రమే చర్యలు తీసుకొని మిగితా వారిని సంబంధిత అధికారులు కాపాడుతున్నారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మహిళలే దేశానికి ఆదర్శం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ జె.ఆర్.సి. కన్వెన్షన్ లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమం నిర్వహించారు. వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సిఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేది తమ లక్ష్యం అని చెప్పారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు.కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే, తీసుకొని దేశం విడిచి పారిపోతున్నారని, మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని తెలియజేశారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# త్వరలోనే కొత్త రూ.20 డినామినేషన్ నోట్లు



**ముంబై (ఆకాంక్ష న్యూస్) :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. త్వరలోనే కొత్త రూ.20 డినామినేషన్ నోట్లు వస్తున్నాయని వెల్లడించింది. మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద వచ్చే ఈ నోట్లపై ప్రస్తుత ఆర్‌బిఐ(%=దీ×%) గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. కొత్త నోట్ల డిజైన్, ఫీచర్లు, ప్రస్తుతం మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్‌లో ఉన్న విధంగానే ఉంటాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఎల్లోరా గుహల చిహ్నం అలాగే ఉంటాయని పేర్కొంది.అయితే గతంలో జారీ చేసిన అన్ని రూ.20 నోట్లు జారీ చేసిన గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా అన్ని చెల్లుబాటు అవుతాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కొత్త నోట్లను అందుబాటులోకి తేవడానికి ఓ కారణం ఉందని చెప్పింది. నాయకత్వం మార్పు వచ్చినప్పుడు ఈ ప్రక్రియ జరగడం సాధారణమే అని పేర్కొంది. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగంపై ఎలాంటి ప్రభావం చూపించదని స్పష్టం చేసింది.

# మహమ్మద్ తరిక్ యూసఫ్ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ప్రముఖ వ్యాపార వేత్త మరియు %చీ=×% మహమ్మద్ తరీక్ యూసఫ్ ఆధ్వర్యం లో చేవెళ్ల ఎంఎల్ఏ కాలే యాదయ్య జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. భారీ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియ చేశారు. జరగబోయే క్యాబినెట్ విస్తరణ లో యాదయ్య మంత్రి పదవి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు ఉన్న స్టార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ మరియు కన్స్ట్రక్షన్ బిల్డర్స్ మరియు డెవలపర్లు తో పాటు కాలే యాదయ్య కి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు

# ఆపరేషన్ కగార్' నిలిపివేయాలి

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలి
- టీపీఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ బి. రమాదేవి



**పెద్దపల్లి ప్రతినిధి(ఆకాంక్ష న్యూస్) :** ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు కోరారు.పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో శనివారం జరిగిన ముఖ్యమైన సమావేశంలో టీపీఎఫ్ నాయకులు ఈ మేరకు తమ అభిప్రాయాలను స్పష్టం చేశారు.జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి టీపీఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ బి. రమాదేవి,పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి,మంథని సంజీవరావు వంటి ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ గనుల వల్ల జరుగుతున్న పర్యావరణ నష్టం,ఇటుక బట్టీలలో ఒరిస్సాకు చెందిన కార్మికుల దోపిడీ, దళితులు,మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడుల వంటి అనేక సమస్యలపై జిల్లా కమిటీ గతంలో చేసిన పోరాటాలను గుర్తు చేశారు.కామ్రేడ్ బెల్లి లలిత, మద్దిలేటి,నల్ల వసంత్,ఆకుల భూమన్న,గద్దర్ వంటి అమరుల త్యాగాలు ప్రజా ఉద్యమాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ఆమె ఉద్ఘాటించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని,మావోయిస్టులతో శాంతియుత చర్చలు ప్రారంభించాలని ఆమె సూటిగా డిమాండ్ చేశారు. అంతేకాకుండా,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు ప్రధాన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని,కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారంలో నిరుపేదలకు చెందిన ఆక్రమిత భూములను వారికి తిరిగి పంపిణీ చేయాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో టీపీఎఫ్ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుమ్మడి కొమురయ్య తిరిగి అధ్యక్షుడిగా ఎన్నిక కాగా,ఉపాధ్యక్షుడిగా గాండ్ల మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా పులిపాక రవీందర్,కమిటీ సభ్యులుగా రాజు,అంజన్న, సుధాకర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న,బొంకూరి లక్ష్మణ్,బొడ్డుపల్లి రవి,విరసం కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య,దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్,ఎరుకల రాజన్న, జైపాల్ సింగ్,పీక కిరణ్, పుల్ల సుచరిత,శ్రీపతి రాజగోపాల్, గూళ్ల రాజు, బత్తారి ఆంజనేయులు, పొన్నం రాజమల్లయ్య, సుధాకర్, సరేందర్, రామిళ్ల బాపు,గట్టన్న, జగన్,బండి శంకర్ తో పాటు పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# అవసరమైతే దేశంకోసం ప్రతీ ఒక్కరం సైనికులమవుతాం

- దేశసమగ్ర రక్షణకోసం ప్రధాని మోదీ సంకల్పం
- పహల్గాం సంఘటన దేశ ఆత్మపై దాడి..
- 140కోట్లమందిని ఒక్కటి చేసే తిరంగాయాత్ర..
- బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి..

**పెద్దపల్లి ప్రతినిధి (ఆకాంక్ష న్యూస్) :** సుందరకాశ్మీరంలోని పెహల్గాములో హిందువులపై ఉగ్రవాదులు జరిపిన దాడి భారత ఆత్మపై జరిగిన దాడిగా దేశప్రధాని నరేంద్రమోదీ అభివర్ణించడం ఆయనకు దేశప్రజలపై ఉన్న శ్రద్ధను తెలియపరుస్తోందని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల మాజీ ఎమ్మెల్యే తిరంగాయాత్ర జిల్లా కన్వీనరు కాశీపేట లింగయ్యతో కలిసి మాట్లాడుతూ, ఉగ్రవాదుల దాడి అనంతరం 140కోట్ల మంది భారతీయులు ఒక్కటై సైనికుల వెంట నిలవడటం గర్వంగా ఉందన్నారు. ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తూ ప్రజలప్రాణాలను తీయాలని చూస్తున్న శత్రుదేశం పాకిస్తానుకు మన సైనికులు తగిన గుణపాఠ చెప్పారని ప్రశంసించారు. మరోమారు దేశంవైపు కన్నెత్తి చూస్తే ప్రపంచపటం నుండి పాకిస్తాన్ మాయమైపోవడం ఖాయమన్నారు. అవసరమైతే దేశరక్షణకోసం ప్రతీ ఒక్కరు ఒక సైనికులమవుతాం అని ఆయన స్పష్టం చేశారు.

**23న పెద్దపల్లిలో తిరంగాయాత్ర..**

దేశసమగ్ర రక్షణ భారతప్రధాని నరేంద్రమోదీ సంకల్పమని అందుకోసం



అహర్ణిషలు ఆయన చేస్తున్న కృషి మరువలేనిదని గుజ్జుల పేర్కొన్నారు. పాకిస్తానుపై అఖండ విజయం సొంతం చేసుకున్న భారత సైనికుల వెంట ఉన్నమనే సంకేతాన్ని అందించేలా దేశవ్యాప్తంగా తిరంగాయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 23న పెద్దపల్లి జిల్లాకేంద్రంలో భారీ తిరంగాయాత్ర నిర్వహించనున్నట్లు వివరించారు. పార్టీలకు అతీతంగా, అన్ని సంఘాలు తిరంగాయాత్రలో పాలుపంచుకోని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తిరంగాయాత్ర కోకన్వీనరు వెళ్ళంపల్లి శ్రీనివాసరావు, నాయకులు ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, జంగ చక్రధర్ రెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్, కడారి అశోక్ రావు, శిలివేరు ఓదెలు, భూషనవేన శ్రీనివాస్ గౌడ్, శివంగారి సతీష్, చాతరాజు రమేష్, తూడి రవీందర్, బొంకూరి చిరంజీవి, ఎండి ఫహీం, కంకణాల జ్యోతిబసు, మిట్టపల్లి వెంకటేషం, మేరుగు రవీందర్, బండ కరుణాకర్, భూషనవేని వేణు గౌడ్, కొమ్ము తిరుపతి, యెల్లంకి రాజేందర్, జనార్ధన్ రెడ్డి, శనిగరం రమేష్, గర్రెపల్లి నార్యాణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే గూడ్స్ పార్సిల్ సర్వీసును కొనసాగించాలి

*దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కి వినతిపత్రం అందజేసిన పెద్దపల్లి రైల్వే హమాలీ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగ సంపత్ యాదవ్*

- ఎన్నో సంవత్సరాలుగా నుంచి ఉపాధి పొందుతున్నాం
- పార్సల్ సర్వీస్ రద్దు చేస్తే హమాలీల కుటుంబాలు రోడ్డున పడుతాయి
- గూడ్స్ పార్సెల్ సర్వీస్ కొనసాగించి రైల్వే గుడ్ షెడ్ హమాలీలను ఆదుకోవాలి

**పెద్దపల్లి ప్రతినిధి (ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి రైల్వే స్టేషన్ నుండి సుదూర ప్రాంతాలకు ప్యాసింజర్ రైళ్లలో ఎగుమతి దిగుమతి రవాణా చేసే మోటార్ సైకిల్, స్వీట్లు, కూలర్,మెటీరియల్,చేపలు,రోయ్యలు, మొదలగునవి భద్రత లేదనే సాకుతో గూడ్స్ పార్సెల్ రవాణా సర్వీస్ నిలిపివేయగా పెద్దపల్లి రైల్వే స్టేషన్లో గూడ్స్ పార్సిల్ సర్వీస్ ను యధావిధిగా కొనసాగించి గూడ్స్ షెడ్ హమాలి కార్మికులను ఆదుకోవాలని రైల్వే హమాలి కోపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగా సంపత్ యాదవ్ శనివారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని కలిసి గూడ్స్ షేడ్ హమలి కార్మికుల పలు సమస్యలపై మెమోరాండం అందజేశారు.పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో గత 60 సంవత్సరాల క్రితం నుంచి రైళ్లలో పప్పులు, ఉప్పు, ఉల్లిగడ్డలు, చక్కెర మిర్చి, రొయ్యలు,మోటార సైకిల్స్, తడకలు డాలలు మొదలగును వాటిని రైళ్లలో ఎగుమతి దిగుమతి గూడ్స్ పార్సెల్ చేస్తూ తాత తండ్రుల నుంచి నేటి వరకు ఉపాధి పొందుతున్నారని కానీ గత కొద్ది రోజుల క్రితం పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో గూడ్స్ పార్సిల్ రవాణా రద్దు చేసినట్లు ఆలస్యంగా అధికారులు పేర్కొన్నారని గూడ్స్ పార్సిల్ సర్వీసును యధావిధిగా కొనసాగించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రజలు అవసరాల దృష్ట్యా హైదరాబాద్ నాగపూర్ తిరుపతి తదితర ప్రాంతాలకు వస్తువులను పార్సిల్ చేయుటకు పెద్దపల్లి రైల్వే గూడ్స్ పార్సిల్ అనుకూలంగా ఉండేదని, కానీ ఇప్పుడు రామగుండం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని జిల్లా ప్రజల అవసరాల నిమిత్తం గూడ్స్ పార్సిల్ సర్వీసును కొనసాగించాలని నాయకులు, వ్యాపారులు, ప్రయాణికులు ఇప్పటికే పలుమార్లు అధికారులకు విన్నవించారని పేర్కొన్నారు. రైల్వే గూడ్ షేడ్ హమలి కార్మికుల సౌకర్యార్థం రైల్వే వారు విశ్రాంతి భవనం నిర్మించారని కానీ సరైన నీటి సౌకర్యం కల్పించలేదని, త్రాగునీటి సౌకర్యం అసలే లేదని కార్మికుల సైకిళ్లు, మోటార్ సైకిల్ లకు రక్షణ లేకపోగా ఎండలోనే ఉంటున్నాయని, హమాలి విశ్రాంతి



గది వెనకాల డ్రైనేజీ నీళ్లతో దుర్గంధం వెదజల్లుతూ కార్మికులు భోజనం చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని కావున హమాలీ కార్మికులకు కనీస సౌకర్యాలైన నీరు, త్రాగునీరు, వెహికల్ స్టాండ్, సౌకర్యాలు కల్పించాలని, దుర్గంధం పెద్ద చదువుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.హమాలీల విశ్రాంతి భవనం ముందు ఆహ్లాదకరంగా గ్రసరి నాటారని, కానీ సరైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో పందులు కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, చీకటి అయిందంటే మందుబాబుల ఆగడాలు ఎక్కువ అవుతున్నాయని, రానున్న రోజులలో ఆసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారే అవకాశాలు ఉన్నాయని, కావున విశ్రాంతి భవనం ముందు గ్రసరికి సరియైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే హమాలి సంఘం డైరెక్టర్లు చిట్టవేణి మోహన్, చిట్టవేణి శ్రీశైలం, దాగేటి రవి, పాలేటి వెంకటేష్, దాగేటి శ్రీనివాస్, బ్యాచ్ పెద్దమనుషులు రాజేశం, సంపత్, రాజ్ మార్, రాజు, రాజేందర్, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# రాబోయే మూడు రోజుల్లో తెలంగాణలో భారీ వర్షాలు




**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** రాబోయే మూడు రోజుల్లో తెలంగాణలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాగల మూడు రోజులలో రిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుండి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది. పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున నైరుతి రుతుపవనాలు మరింత పురోగమిస్తూ దక్షిణ అరేబియా సముద్రం, దక్షిణ బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలు, అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతం, మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలలోకి ప్రవేశించే అవకాశం ఉంది. దక్షిణ తెలంగాణ, దాని పరిసర ప్రాంతాలలో ఈరోజు ఒక ఉపరితల చక్రవాత ఆవర్తనం ఏర్పడింది. నిన్న ఆగ్నేయ బంగాళాఖాతం, దాని పరిసరాల్లో ఏర్పడిన ఉపరితల చక్రవాత ఆవర్తనం ఈరోజు సగటు సముద్ర మట్టం నుండి 1.5 నుండి 5.8 కి మీ ఎత్తులో కొనసాగుతోంది. ఈ ఆవర్తనం నుండి ద్రోణి ఒకటి మధ్య కోస్తా ఆంధ్ర తీరం వరకు సగటు సముద్రమట్టం నుండి 1.5 %ఽ% 5.8 కి. మీ ఎత్తులో ఏర్పడింది. ఈ ద్రోణి ఎత్తు పెరిగే కొద్దీ నైరుతి దిక్కుకు వాలి ఉంది అని వాతావరణ శాఖ పేర్కొంది.ఇక రాగల మూడు రోజుల్లో రాష్ట్రంలో.. ఈ రోజు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని జిల్లాలలో చాలాచోట్ల కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు రాష్ట్రం లోని కొన్ని జిల్లాలలో కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉంది.ఈరోజు, రేపు రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో ఉరుములు మెరుపులు, గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగం కలిగిన ఈదురుగాలులు కూడిన భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో ఉరుములు మెరుపులు మరియు గంటకు 30-40 కి.మీ వేగం కలిగిన ఈదురుగాలతో కూడిన వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉంది అని హ్యెదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

# పెళ్లికి ముందురోజు వేరే అమ్మాయితో పెళ్ళికొడుకు జంప్...



**కరీంనగర్ (ఆకాంక్ష న్యూస్) :** ఒకరినొకరు చూసుకున్నారు. పెళ్లి చూపుల్లో వారి మధ్య ఇష్టం కుదరడంతో ఇద్దరి అంగీకారంతో పెద్దలు పెళ్లికి నిశ్చయించారు. దీంతో ఇరువైపుల పెద్దలు పెళ్లికి ముహూర్తం ఖరారు చేశారు. వధువు పెళ్లికూతురుగా ముస్తాబయింది. బంధువుల రాకపోకలు ఇంటి నిండా హడావిడితో సందడి వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలోనే అంతా బాగానే ఉంది అనుకున్న సమయంలో పెళ్ళికొడుకు చేసిన వ్యవహారం ఒక్కసారిగా అందరిని షాక్ కు గురి గురిచేసింది.వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం రంగాపూర్‌లో ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి మధుకర్ రెడ్డికి హుజురాబాద్ మండలం కాట్రపల్లికి చెందిన ఓ అమ్మాయితో నిచ్చితార్థం జరిగింది. మే 17న వీరి పెళ్లి జరగాల్సి ఉండగా.. అమ్మాయి తరఫు వారు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.అందరూ పెళ్లి హడావిడిలో మునిగి ఉన్నారు. వధువు ముస్తాబైంది. వరుడు కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. ఎంతసేపైనా వరుడే కాదు వరుడి తరుపు బంధువులు కూడా రావడం లేదు. ఇంతలోనే గుండె పగిలే వార్త. వరుడు వేరే అమ్మాయితో పెళ్లి చేసుకున్నట్లు సమాచారం అందుతో ఒక్కసారి పెళ్లి పందిరి మూగపోయింది. అందరు షాక్ గురైయ్యారు. కానీ, ఇంతలోనే పెళ్లికి ఒక రోజు ముందు మధుకర్ రెడ్డి మరో అమ్మాయిని ఎవరికీ తెలియకుండా పెళ్ళి చేసుకొన్నాడు. రూ.40 లక్షల విలువైన అర ఎకరం భూమి,10 తులాల బంగారం, 6 లక్షల నగదుతో పెళ్లికి ఒప్పుకున్న వరుడు ఇలా పెళ్లి రోజు ఊహించని షాక్ ఇవ్వడంతో వధువు తల్లిదండ్రుల గుండె పగిలినంత పనైంది. దీంతో అమ్మాయి తల్లి దండ్రులలు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వరుడి కోసం గాలిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని పెళ్లి కూతురు తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# మానవాళికి పాకిస్థాన్ ప్రమాదకరంగా మారింది : ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ




**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** పాకిస్థాన్ ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదని, ఆ దేశం మానవాళికి ప్రమాదకరంగా మారినట్లు ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఇటీవల జరిగిన పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో.. పాకిస్థాన్ చర్యల గురించి ప్రపంచ దేశాలకు తెలియజేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆల్ పార్టీ బృందాన్ని పంపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అంశాన్ని పేర్కొన్నారు.

# అంత్యక్రియలకు వెస్సో సహాయం

**తూర్పు గోదావరిజిల్లా (ఆకాంక్ష న్యూస్) :** వెములూరి వీరబాబు (45) తూర్పు గోదావరి జిల్లా తుని పట్టణానికి చెందిన కార్పెంటర్, ఇద్దరు పిల్లల తండ్రి. ఆయనకు రెండు కిడ్నీలలోనూ వైఫల్యం ఏర్పడింది. మొదట విశాఖపట్నంలో చికిత్స తీసుకున్నారు. అతని కుటుంబం చేతిలో ఉన్న డబ్బంతా ఖర్చు చేసిన తర్వాత, ఆయన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్దిరోజుల క్రితం ఆయన శివైక్యం చెందారు. అయన భార్య సత్యవతి, భర్త చికిత్స కోసం తమ వద్ద ఉన్న డబ్బంతా ఖర్చయిన నేపథ్యంలో, అంత్యక్రియలు పూర్తి చేసేందుకు సహాయం కావాలని స్థానిక నాయకుల ద్వారా వెస్సో ట్రస్ట్ ను సంప్రదించారు. స్పందించిన వెస్సో ట్రస్టీలు గౌరవ దాత శ్రీమతి తాళాబత్తుల శ్రీలక్ష్మి గారి సహకారంతో సత్యవతి కి రూ.10,000/-లు అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ అంత్యక్రియలు వంటి పుణ్య కార్యానికి ఆర్థిక సహాయం చేస్తోన్న గౌరవ దాత శ్రీమతి తాళాబత్తుల శ్రీలక్ష్మి గారికి వెస్సో ట్రస్ట్ తరఫున ధన్యవాదములు తెలిపారు.

# దళిత ఎంపీ అని ప్రభుత్వాధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించకుండా అవమానిస్తున్నారు..


BAKKI VENKATAIAH, B.A. B.Ed.,
Chairman
STATE COMMISSION FOR SCHEDULED CASTES AND SCHEDULED TRIBES (TSSCSTC)
GOVERNMENT OF TELANGANA
D.O.Lr. No. 228/TS/SC/ST/Commission/2025,Dt.17-05-2025.


**గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) :** సరస్వతి పుష్కరాల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు జరిగిన అవమానంపై దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు పిలవకుండా చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణను అభివృద్ధి పనులకు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించకుండా అవమానానికి గురి చేస్తున్న పెద్దపల్లి, భూపాలపల్లి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముగ్గురి మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య, సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ లకు కలెక్టర్లపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బొంకూరి మధు మాట్లాడుతూ... కాలేశ్వరంలో సరస్వతీ పుష్కరాల సందర్భంగా ఫ్లెక్సీలలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫోటో లేకుండా ప్రోటోకాల్ ఉల్లంఘించి దళిత ఎంపీని అవమానించిన దేవాదాయ శాఖ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి వెంటనే ప్రభుత్వం చీఫ్ సెక్రటరీకి డిజిపి కి సిఫార్సు చేసినట్లు స్పష్టం చేశారు.

# స్థానికత నిబంధనపై కోర్టుకెక్కిన రెండు ఏజెన్సీలు

## హైకోర్టుకు వేసవి సెలవుల తర్వాతే బెంచ్ మీదికి రానున్న కేసు

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం టెండర్లను పిలిచింది.

### ఇక్కడే ఆఫీసు ఉండాలి



పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశించారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా టెండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది.

### రాష్ట్రంలో రేషన్ కార్డులు 90.42 లక్షలు

రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్ధిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి.

### కొత్తగా 15లక్షల ధరఖాస్తులు

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు. ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.

# వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి...



**మంచిర్యాల జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** భారీ వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మంచిర్యాల జిల్లా కోటపల్లి రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రంలో ఉంచిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయిందని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని వారు డిమాండ్ చేశారు. అధికారుల జాప్యం వల్లే కురిసిన భారీ వర్షాలకు వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయిందన్నారు. ఇప్పటికైనా దీనిపై అధికారులు ప్రభుత్వం స్పందించాలని వారు డిమాండ్ చేశారు

# ఏపీఐఐసీ కాలనీలోని కామన్ సైట్ సమస్యకు త్వరలోనే పరిష్కారం:ఎమ్మెల్యే గద్దె రామమోహన్

- ఒక్క రూపాయి భారం పడకుండా సమస్యను పరిష్కరిస్తాం
- ఏపీఐఐసీ కాలనీ సమావేశంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**పటమట, ఆకాంక్ష:** తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఏపీఐఐసీ కాలనీలోని కామన్ సైట్ రెగ్యులరైజేషన్ అంశానికి సాధ్యమైనంత త్వరలోనే పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఏపీఐఐసీ కాలనీ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని ఇళ్ళ స్థలాల రెగ్యులేషన్ అంశంపై కాలనీ పెద్దలతో స్థానిక కళ్యాణ మండపం లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఏపీఐఐసీ కాలనీలో ఎప్పటి నుంచో ఉన్న కామన్ సైట్ సమస్యను పరిష్కరించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోందన్నారు. పలుమార్లు అధికారులు, కాలనీ పెద్దలతో సమావేశం నిర్వహించడమే కాకుండా ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు స్వయంగా ఈ ప్రాంతాన్ని సందర్శించారని చెప్పారు. 50 సంవత్సరాల క్రితం ఉన్న రికార్డులను సైతం పరిశీలించి ఈ కాలనీలోని కామన్ సైట్‌లకు ఎవరు నగదు చెల్లించారు, ఎంత చెల్లించారు వంటి అంశాలను సైతం నిశితంగా పరిశీలించారని చెప్పారు. ప్రస్తుతం ఏపీఐఐసీ కాలనీలో నివాసం ఉంటున్న వారిపై ఒక్క రూపాయి కూడా ఆర్థికభారం పడకుండా ఈ స్థల సమస్యను పరిష్కరించడానికి తాను ప్రయత్నిస్తున్నానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. పేద ప్రజలకు న్యాయం చేయాలని, పేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు కేటాయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న వారికి సైతం వారి పేరుతో ఇళ్ళను మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే పలుమార్లు ఏపీఐఐసీ కాలనీలోని



సమస్యపై కాలనీ పెద్దలు, ఏపీఐఐసీ అధికారులు, ఛైర్మన్ తో సమావేశం నిర్వహించామని, మరోసారి కాలనీ పెద్దలతో సమావేశమైన తర్వాత ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు ఛాంబర్‌లో కూర్చుని నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ప్రస్తుతం కాలనీలో ఉంటున్న వారిపై ఒక్క రూపాయి భారం కూడా పడకుండా సమస్యను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తున్నానని, సాధ్యమైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఏపీఐఐసీ కాలనీ అధ్యక్షుడు పాతూరి సాంబశివరావు మాట్లాడుతూ ఏపీఐఐసీ కాలనీలో కామన్ సైట్‌ను ఇంటి యజమానుల పేరుతో రిజిస్ట్రేషన్ చేయాలని గత 40 సంవత్సరాలుగా అధికారులను కోరుతున్నామన్నారు. గతంలోనే ఈ సమస్యను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రత్యేక చోరవ చూపించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించడానికి కృషి చేశారని, కాని కొన్ని కారణాల వల్ల పరిష్కారం కాలేదన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారని అందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కార్పోరేట్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు గొల్లపూడి నాగేశ్వరావు, గాది అయ్యప్పరెడ్డి, రెడ్డి రాంబాబు, అబ్ధుల్‌కలాం, పి.సత్యనారాయణ, ఎండీ.జాని, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై కేసు నమోదు...



**ఆదిలాబాద్(ఆకాంక్ష న్యూస్) :** కొంతమంది నకిలీ పత్రాలను సృష్టించి ప్రభుత్వ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నం చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... పట్టణానికి చెందిన సయ్యద్ షాబుద్దీన్, మహమ్మద్ అక్రములు భుక్తాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించాలని దురుద్దేశంతో అక్రమ్ సయ్యద్ షాబుద్దీన్ పై నకలీ దస్తావేజులను సృష్టించి అక్రమ పద్ధతిలో ఇంటి నంబర్ తీసుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని వెల్లడించారు. అంతేకాకుండా గత 35 సంవత్సరాలుగా అదే మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్నట్లు తప్పుడు వివరాలను నమోదు చేయించారని అయితే ఇందులో మున్సిపాలిటీ సిబ్బంది పాత్రపై కూడా విచారణ కొనసాగుతుందని ఎవరైనా ఇందులో ఉన్నట్లు తేలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి జీవన్ రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు ఎవరైనా ప్రయత్నం చేస్తే వారిపై మీడియాతో నమోదు చేస్తామని నిందితులపై ఆదిలాబాద్ ఫోటో పట్టణ పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశామన్నారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు అండగా భారతీయ జనతా పార్టీ.



**అల్లూరి, ఆకాంక్ష:** అల్లూరి సీతారామరాజు జిల్లా వైరామవరం మండలం ఎర్రం రెడ్డిపాలెం గ్రామంలో ప్రమాదశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కారం బాబురావు,కారం లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన భారతీయ జనతా పార్టీ నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు). ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి వంటపాత్రలు దుప్పట్లు, చీరలు, కూరగాయలు, పప్పులు,అందించారు.బాధితులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తక్షణ సాయం అందివ్వాలని, నష్టపరిహారాన్ని అంచనా వేసి, పేద గిరిజన కుటుంబాన్ని ఆదుకుని పక్కగృహ నిర్మాణం చేపట్టాలని, ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఈక బుల్లి కొండలు దొర, వై.రామవరం మండల బిజెపి అధ్యక్షులు కడబాల ఆది విష్ణు, సారపు వీర ప్రతాప్ దొర, బుడమల అబ్బాయి రెడ్డి,సర్పంచ్ కత్రం చెన్నారావు, కూటమి నాయకులు ఈక నరసన్న దొర, మద్దికొండ మోహన్, వలల వెంకీటేశ్వరాలు, %వఇ% సర్పంచ్ పూసం అమ్మన్న దొర, మడి కామరాజు, కుంజం సత్తిబాబు,తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డా. కొల్లూరి కి మరో అరుదైన గౌరవం



**పెడన, ఆకాంక్ష:** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరొక అరుదైన గౌరవం లభించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మెమోరియల్ జాతీయ అవార్డుకు డా. కొల్లూరి ఎంపికయ్యారు. నటరత్న డా నందమూరి తారకరామారావు 102వ జయంతి, దర్శకరత్న దాసరి నారాయణరావు 78వ జయంతిని పురస్కరించుకొని విశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళాపరిషత్ వారు మంగళవారం విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు అందిస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించిన నిర్వాహకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మెమోరియల్ జాతీయ అవార్డును సేవా రంగంలో డా. కొల్లూరికి అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం పెడన మండల ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవ ప్రతినిధులు తో పాటు పట్టణ పుర ప్రముఖులతోపాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పలువురు డా. కొల్లూరికి అభినందనలు తెలియజేశారు.

## కృష్ణ జిల్లా APGEA ఆధ్వర్యంలో "చలో విజయవాడ" సమావేశానికి ఆహ్వానం



**మచిలీపట్నం, మే 17, ఆకాంక్ష:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (APGEA) కృష్ణ జిల్లా శాఖ అధ్యక్షులు పి. రాము మరియు ప్రధాన కార్యదర్శి సూచనల మేరకు,జూన్ నెల 5వ తేదీన విజయవాడలో జరగబోయే "చలో విజయవాడ" సమావేశానికి కృష్ణ జిల్లాలోని ఉద్యోగులను ఆహ్వానిస్తున్నారు.రాష్ట్ర %ఞా+జూా% అధ్యక్షులు కామ్రేడ్ కె.ఆర్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరగనున్న ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఈ నేపథ్యంలో, జిల్లా %ఞా+జూా% నాయకులు గోడ పత్రాలు జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయము నందు ఆవిష్కరించుట జరిగినది.ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు కూడా ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని నాయకులు కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే లక్ష్యంతో ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. APGEA నాయకులు మాట్లాడుతూ, "రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ తమ హక్కుల కోసం ఏకం కావాల్సిన సమయం ఇది. విజయవాడలో జరగబోయే ఈ చలో విజయవాడ సమావేశం ఉద్యోగులందరికీ ఒక వేదిక కానుంది. కావున, ఉద్యోగులందరూ ఈ సమావేశానికి తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాము" అని అన్నారు.ఈ కార్య క్రమములో పి. రాము అధ్యక్షులు, తోట ప్రసాద్, కార్యదర్శి, సురేష్ నాయక్, ట్రెజరర్, జి. శ్రీనివాస్, సి.హెచ్.ఎస్.ఆర్. పవన్ కుమార్, యం. రాంప్రసాద్, బాలాజీ, ప్రసాద్, లోకేష్, పరమేశ్వర రావు, రాం కుమార్ మరియు ఇతర నాయకులు పాల్గొనుట జరిగినది.

## గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ




**మచిలీపట్నం, ఆకాంక్ష:** శనివారం మచిలీపట్నం పరిధిలో కానూరు పంచాయతీ లోని పెద కానూరు లోని పాటిమీద ఉన్నటి వంటి అంగన్వాడీ స్కూల్ నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ) గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపు సత్యనారాయణ గ్రామా ప్రజలు , ఉద్యోగు లతో స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సంకల్పానికి ప్రజలందరు కట్టుబడి ఉండాలని, చెత్తను డస్టబీన్ లో వేయాలని,ప్లాస్టిక్ వాడకం నిషేదించాలన్నారు . సదరు ప్రోగ్రాం కి పంచాయితీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు , పీత రాము , బొమ్మిడి పెద ఏడుకొండలు ,గోపు వెంకటరమణ,బొలిశెట్టి నాని , బొమ్మిడి కొండలరావు , వీర చిన్న, బోట్ల సాయి,ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్ , బుక్ కీపర్లు, ఆశ వర్కర్స్ , అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన తప్పనిసరి:ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**బీట్ ద హీట్ పేరుతో ప్రచారం నిర్వహించడం అభినందనీయం**
**13వ డివిజన్‌లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

**పటమట, ఆకాంక్ష:** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్ పేరుతో వేసవిలో డీ హైడ్రేషన్ కాకుండా మనుషులు తీసుకోవాల్సిన జాగ్రత్తపై అవగాహన కల్పించడం అభినందనీయమని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 13వ డివిజన్ సాయిబాబా కల్యాణ మండపం దగ్గర స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరయ్యారు. మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం వేసవిలో పక్షుల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి కుండీలను ఏర్పాటు చేసి వాటిలో నీటిని పోశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బీట్ ద హీట్ పేరుతో అవగాహన కల్పించడం చాలా అవసరమని అన్నారు. గతంలోని టీడీపీ ప్రభుత్వ హాయంలో దోమలను పారద్రోలడానికి ప్రత్యేకంగా కార్యక్రమం చేపట్టామన్నారు. దోమలపై దండయాత్ర పేరుతో 2014వ సంవత్సరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు ప్రతిపక్ష పార్టీగా వైఎస్సార్‌సీపీ వారు అవహేళన చేశారన్నారు. అప్పుడు అవహేళన చేసిన వారు తర్వాత అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాల్లో దోమల నివారణకు ఒక్క చర్య కూడా తీసుకోలేదన్నారు. అందువల్ల వైఎస్సార్‌సీపీ పాలనలోని ఐదు సంవత్సరాల్లో దోమల వల్ల ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు పడి ఆనారోగ్యానికి గురయ్యారని చెప్పారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు గుడ్లు పెట్టి పెరుగుతాయన్నారు. మంచినీటిని మనుషులకు అందచేయడమే కాకుండా పక్షులకు కూడా నీరు అందించేందుకు ప్రత్యేకంగా కుండీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వేసవిలో నీటిని ఎక్కువుగా తాగాలని, కొబ్బరినీళ్ళు, నిమ్మకాయ రసం, మజ్జిగ ఎక్కువుగా తీసుకుని డీహైడ్రేషన్ కాకుండా ప్రతి ఒక్కరూ చూసుకోవాలన్నారు. కార్పోరేటర్ ముమ్మనేని ప్రసాద్ మాట్లాడుతూ పరిశు భ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నగరంలో వేడి చాలా ఎక్కువుగా ఉందన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర లో భాగంగా ఎండ తీవ్రత తగ్గించుకోవాలనే అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. నియోజవకర్గంలోని ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నా తాను ఉన్నానంటూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముందు ఉంటున్నారన్నారు. రేషన్‌కార్డులు కొత్తగా దరకాస్తు చేసుకోవాలన్నా, మార్పులు చేర్పులకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించారని చెప్పారు. కొత్తగా రేషన్ కార్డు కావాల్సిన వారు ఎవరైనా ఉంటే వెంటనే సచివాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ జోనల్ కమీషనర్ షఫీ, ఈఈ సామ్రాజ్యం, డీఈలు కోటేశ్వరరావు, గద్దె ప్రసాద్, రమేష్, ఏఈ రాఘువేణి తదితరులు పాల్గొన్నారు.




# బదిలీలకు సిద్ధమైన వేళ టీచర్ల సంఘాలు చర్చలను బహిష్కరించడం సరికాదు.

**టీచర్ల సమస్యలకంటే విద్యార్థుల భవిష్యత్, అభివృద్ధి కొరకు ప్రాధాన్యత ఇవ్వాలి**

- ఒక్కో టీచర్ కు ఒక్కో సమస్య అనేలా డిమాండ్లతో ప్రాతినిధ్యాలు సబబు కాదు
- అందరికీ వెబ్ కౌన్సెలింగ్ మాత్రమే అత్యుత్తమ మార్గం
- తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే వర్తించేలా డిమాండ్ పెట్టండి

**విజయవాడ, ఆకాంక్ష:** రాష్ట్రంలో పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు బదిలీలకు ఎదురు చూస్తూ జీవోలు వచ్చే సమయంలో అధికారులతో టీచర్ల సంఘాలు చర్చలను బహిష్కరించాలానే నిర్ణయం సరికాదని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. అమరావతిలో సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులు ఉపాధ్యాయ సంఘాలతో పలుమార్లు చర్చలు జరిపారని ఆ చర్చల సారాంశాన్ని అధికారులు ఎప్పటికప్పుడు తెలియజేయడం తప్ప ఉపాధ్యాయ సంఘాలు ద్వారా టీచర్లకు తెలియ చేస్తున్న పరిస్థితులు లేవన్నారు.సంఘ నాయకుల హోదాలో పలుమార్లు చర్చలకు వెళ్ళటం,పోటీపడి అధికారులకు, ఎమ్మెల్సీలకు వినతి పత్రాలు అందిస్తూ ఫోటోలు కోసం తాపత్రయపడటం తప్ప చర్చల్లో సాధిస్తున్నది ఏమీ కనబడడం లేదన్నారు. డిమాండ్ల పేరుతో పదులకొద్ది సమస్యలు ఏకరువు పెట్టేకన్నా క్షేత్రస్థాయిలో మెజార్టీ ఉపాధ్యాయులు,పాఠశాలలకు చెందిన సమస్యల పరిష్కారం కోసమే సంఘ



నేతలు ప్రయత్నించాలన్నారు. నాయకుల వినతిపత్రాలు ద్వారా సమర్పించే డిమాండ్లలో ఒక్కో టీచర్ కి ఒక్కో కోరిక లా ఉంటున్నాయన్నారు. బదిలీలలో సంఘ నాయకులు,వారి కుటుంబ సభ్యులకి చెందిన వారికి జరిగే లాభ,నష్టాలు ఆధారంగా డిమాండ్లు పెట్టవద్దని,అధికారులతో పట్టు విడుపుల ధోరణితో బదిలీల ప్రక్రియ సజావుగా కొనసాగేలా చూడాలని ఉపాధ్యాయ సంఘాలను సురేష్ బాబు కోరారు.కౌన్సెలింగ్ కేంద్రాలలో రోజులకొద్దీ వేచిచూసే పని లేకుండా అందరికీ వెబ్ కౌన్సిలింగ్ మాత్రమే అత్యుత్తమ మార్గమని అన్నారు.సంఘాలు కేవలం టీచర్ల సమస్యలే కాకుండా పేదపిల్లల భవిష్యత్తు,అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.తల్లికివందనం ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు మాత్రమే వర్తించేలా సంఘాలు మొదటి డిమాండ్ గా పెట్టాలని కోరారు.

# జిల్లా పోలీస్ శాఖకు 3 డ్రోన్ లను బహుకరించిన దాతలు.

**డ్రోన్ లను వినియోగించుకొని అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను సమర్ధవంతంగా కట్టడి చేసే అవకాశం ఉంటుంది.**

- దాతలను అభినందించి ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ
- పోలీస్ యంత్రాంగం మరింత సమర్ధ వంతంగా విధులు నిర్వహించేందుకు డ్రోన్ లు ఎంతగానో దోహద పడతాయి.
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల, ఆకాంక్ష:** పోలీస్ శాఖలో సాంకేతికతను వినియోగించుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు డ్రోన్లు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీస్ యంత్రాంగం అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను సులువుగా కట్టడి చేసేందుకు ఉపయోగపడే అత్యాధునిక DJI Air 3S డ్రోన్ లను దాతలు శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సమక్షంలో మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు స్టేషన్ ల పోలీస్ అధికారులకు అందజేసినారు. మార్టూరు గ్రానైట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సభ్యులు కలిసి మార్టూరు పోలీస్ స్టేషన్ కు డ్రోన్ ను బహుకరించారు. దానిని ఎస్పీ చేతుల మీదుగా మార్టూరు సిఐ శేషగిరిరావు అందుకున్నారు. బల్లికురవ మండలానికి చెందిన సూర్య డైరీ ప్రొప్రైటర్ ఇప్పర్ల అంజిరెడ్డి, సంతమాగులూరు మండలానికి చెందిన గడిపర్తి రామకృష్ణ లు బల్లికురవ సంతమాగులూరు స్టేషన్లకు డ్రోన్ లను బహుకరించారు వాటిని ఎస్పీ చేతుల మీదుగా సంతమాగులూరు సిఐ వెంకటరావు, బల్లికురవ ఎస్.ఐ నాగరాజు లు అందుకున్నారు. డ్రోన్లను బహుకరించిన దాతలను జిల్లా ఎస్పీ దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి పోలీస్ శాఖ నుండి అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేసినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేర నియంత్రణ, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు డ్రోన్ లు ఎంతగానో దోహదపడతాయన్నారు. శాంతి




భద్రతలను పరిరక్షించడంలో సాంకేతికత పాత్ర కీలకమన్నారు. పోలీసు శాఖలో డ్రోన్ ల వినియోగం భద్రతా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చిందన్నారు. పోలీసు సిబ్బంది వెళ్లలేని ప్రాంతాల్లోనూ డ్రోన్ ల సాయంతో నిఘా పెట్టడం ద్వారా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని, పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి తక్షణం ఆ ప్రదేశాలకు చేరుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్న ప్రదేశాలను డ్రోన్ ల ద్వారా త్వరగా గుర్తించడం ద్వారా వేగవంతంగా సహాయక చర్యలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించవచ్చునన్నారు. వీఐపీ ల బందోబస్తులలో, తిరునాళ్ళలు, ర్యాలీలు, ఊరేగింపులు జరిగే సమయాలలో డ్రోన్లను వినియోగించుకొని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించవచ్చునన్నారు. జిల్లా పోలీస్ శాఖ సాంకేతికను అందిపుచ్చుకొని మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు దోహద పడే డ్రోన్ లను దాతలు బహుకరించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, మార్టూరు ఇన్స్పెక్టర్ శేషగిరి రావు, సంతమాగులూరు సిఐ వెంకటరావు, బల్లికురవ ఎస్.ఐ నాగరాజు, ఐటి కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, దాతలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర విజయవంతంలో

# ప్రజల భాగస్వామ్యం కీలకం

**జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి • పచ్చని చెట్లను పెంచుదాం.. ఎండ వేడిమిని అధికమిద్దాం.**





**విజయవాడ, ఆకాంక్ష:** స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పచ్చదనానికి ప్రాధాన్యతానిచ్చి చెట్లను పెంచడం ద్వారా ఎండ వేడిమిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ) ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో "బీట్ ద హీట్" నినాదంతో సత్యనారాయణపూరం సర్కిల్%-%2 కార్యాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమానికి భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ) ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరై స్వచ్ఛత కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాల విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. ప్రభుత్వ పరంగా చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి వాటిని విజయవంతం చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు. ఎండ వేడిని అధికమించేందుకు చెట్లను నాటి సంరక్షించడమే ఏకైక మార్గం అన్నారు. సాధారణంగా పట్టణాలలో ఎక్కువ శాతం భూమి కాంక్రీట్ తో కప్పబడి ఉంటున్న కారణంగా మొక్కలు పెరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. అందువల్ల పట్టణ ప్రాంతంలోని ప్రజలు అధిక వేడిమి బారిన పడతారన్నారు. దీనిని అధికమించేందుకు ప్రభుత్వ స్థలాలతో పాటు ప్రైవేట్ స్థలాలో కూడా మొక్కలను నాటి సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దీనితో పాటు విచ్చలవిడిగా ప్లాస్టిక్ వస్తువులను వినియోగించే చెడు సాంప్రదాయాన్ని విడనాడలన్నారు. జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ నిషేధాన్ని సమర్ధవంతంగా అమలు చేసి పర్యావరణాని పరిరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి తెలిపారు. స్థానిక శాసనసన సభ్యులు ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు మట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ఒక బృహత్తరమైన కార్యక్రమం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వాతావరణంలో వచ్చే మార్పులను అధిక మించేందుకు మొక్కలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకం పెనుభూతం లాటిదని పర్యావరణానికి హని కలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని గట్టిగా అమలు చేయాలని లేదట్టే మన భావితరాలకు పెద్ద ముప్పు తప్పదని హెచ్చరించారు. వడగాల్పుల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎండ వేడిని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత మేరకు ప్రజలు జాగ్రత్త చర్యలు పాటించాలని కోరారు. నగర పాలక సంస్థ కమీషనర్ హెచ్ ఎం ధ్యాన చంద్ర మాట్లాడుతూ జనవరి నుండి ప్రతినెలా మూడో శనివారం ఒక ఇతివృత్తంతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఈ నెల బీట్ ది హీట్ నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలన్నారు. భవనాలలో నివాసం ఉంటున్న వారు టెర్రస్ గార్డెన్ పెంపకం పై మక్కువ చూపాలన్నారు. బ్లేజ్ వాడగా పేరొందిన విజయవాడ నగరంలో వేసవిని దృష్టిలో పెట్టుకుని 64 వార్డులలో 186 సచివాలయ పరిధిలో 12 కోట్ల రూపాయలను వ్యయంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు 84 చలివేంద్రాలను ఏర్పాటు చేశామని, పశువుల కొరకు 120 ప్రాంతాలలో పక్షుల కొరకు 50 ప్రాంతాలలో నీటి తొట్టెలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం హాజరైన అధికారులు సిబ్బంది ప్రజలతో పరిసరాల పరిశుభ్రత కొరకు కొంత సమయం కేటాయిస్తానని.. నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొన్ని శ్రమ దానం చేసి, పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని నా తోటి వారికి కూడా స్వచ్ఛత పచ్చదనం పై అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్‌డివో కె. చైతన్య, అడిషనల్ కమీషనర్ ప్రాజెక్ట డా. డి. చంద్ర శేఖర్, ఛీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్‌రెడ్డి, ఇన్‌చార్జ్ చీఫ్ మెడిక్ హెల్త్ ఆఫీసర్ డా. గోపాలకృష్ణ, నాయక్, జాయింట్ డైరెక్టర్ అమృత, జోనల్ కమీషనర్ కె. ప్రభుదాస్, నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు:ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం: మే 17, ఆకాంక్ష:** స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, దీనిని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ గీతాంజలి శర్మ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రీ కన్సెప్షన్ అండ్ ప్రీ నాటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ (పిసిపిఎన్డిటి) చట్టంపై జిల్లాస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆరవ అదనపు జిల్లా జడ్జి పి పాండురంగారెడ్డితో కలసి స్కానింగ్ కేంద్రాల దరఖాస్తుదారుల పత్రాలను పరిశీలించి అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉన్న జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో పక్కా నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించాలన్నారు. స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై మాత్రమే కాకుండా అడిగినవారు ,ప్రోత్సహించిన వారిపై సైతం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరవ అదనపు జిల్లా జడ్జి పి పాండురంగారెడ్డి జిల్లా జనాభాలో స్త్రీ పురుష లింగ నిష్పత్తుల గణాంకాలపై అధికారులను ఆరా తీశారు. స్త్రీ పురుష లింగ నిష్పత్తులలో వ్యత్యాసం లేకుండా క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ప్రస్తుతం జిల్లాలో రిజిస్ట్రేషన్ కలిగిన స్కానింగ్ కేంద్రాలు మొత్తం 89 ఉండగా, వాటిలో 17 ప్రభుత్వ, 72 ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం కొత్తగా స్కానింగ్ రిజిస్ట్రేషన్ కోసం ఐదు, పునరుద్ధరణ (రెన్యువల్) కోసం మూడు, రద్దు (క్యాన్సిలేషన్) కోసం ఒకరు దరఖాస్తు చేసుకున్నారని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ వివరించారు. సమావేశంలో కమిటీ సభ్యులు ధర్మతేజ, పి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యా మాస్ మీడియా అధికారి సిహెచ్ వాణిశ్రీ పాల్గొన్నారు.

## వర్ల కుమార్ రాజా తో బండి రామకృష్ణ భేటీ



**పామర్రు, ఆకాంక్ష:** పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ను వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ కృష్ణా జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ. అనంతరం ఇరువురు నాయకులు ఏకాంతంగా రాష్ట్ర రాజకీయాలపై కొద్దిసేపు ముచ్చటించారు రైతులకు సేవ చేసే అవకాశం కూటమి ప్రభుత్వంలో రామకృష్ణకు రావడం పట్ల వర్ల కుమార్ రాజా అభినందనలు తెలిపారని తన సహకారం ఎప్పుడూ ఉంటుందని రైతు సంక్షేమం కోసం కృషి చేయాలని వర్ల రాజా తెలిపారని బండి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు నాయకులు కొండ మేస్త్రి, కోటి, మైఖేల్, కోన ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువుల గుంతలపై అవగాహన కల్పించండి:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**వారం రోజుల్లో టైప్-1, టైప్-2 గుంతల పనులు ప్రారంభించండి**

### జిల్లాలో తొలివిడత 17 వేల గుంతల నిర్మాణం పూర్తికావాలి



**విజయవాడ, ఆకాంక్ష:** పారిశుద్ధ్యం సమస్యకు చెక్ పెట్టేందుకు, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు దోహదం చేసే సేంద్రియ ఎరువుల గుంతల(కంపోస్ట్ పిట్)పై పెద్దఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో తొలివిడత లక్ష్యమైన 17 వేల గుంతలకు అంచనాలు రూపొందించి, వారం రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. శనివారం జి.కొండూరులో సేంద్రియ ఎరువుల గుంతల తవ్వకం కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో సేంద్రియ ఎరువుల గుంతలను ప్రజలు ఎలాంటి ఖర్చు లేకుండా ఏర్పాటు చేసుకోవచ్చుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండు రకాల గుంతలు అందుబాటులో ఉన్నాయని.. టైప్-2లో మీటరు వ్యాసంతో 3 అడుగుల లోతుగల గుంతలను రెండింటిని వాటికి తవ్వినమట్టిని ఒక అడుగు వదిలి చుట్టూ గుట్టగా వేయాలి. దీనికి రెండు పనిదినాలు కల్పిస్తారు. ఇంటివద్ద వంట గది వ్యర్థాలతో ఇతర ఇంటి వ్యర్థాలతో వీటిని నింపి ఒక గుంత నిండిన తరువాత రెండో గుంత ఉపయోగించడం జరుగుతుంది. టైప్ 1 కంపోస్టు పిట్ పశువులు కలిగిన ఇళ్లు లేదా పశువుల షెడ్ల వద్ద ఏర్పాటు చేసుకోవచ్చని.. 1.5 మీ. పొడవు, 1.5 మీటర్ల వెడల్పు, 3 అడుగుల ఒకటి లేదా రెండు గుంతలను పశువులు కలిగిన ఇళ్ల వద్ద/పశువుల షెడ్ల వద్ద ఏర్పాటు చేసుకుంటారు వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మార్చేందుకు నిర్మాణం చేయడం జరుగుతుందని, ఒక గుంత నిర్మాణానికి మూడు పనిదినాలు చొప్పున రెండింటికీ ఆరు పనిదినాలు కల్పిస్తారు. ఈ గుంతల ద్వారా పశు వ్యర్థాలను, పశువుల పేడ వంటివాటిని ఇందులో వేసి కంపోస్టుగా మార్చవచ్చు. దీనివల్ల పారిశుద్ధ్యం మెరుగుపడటంతో పాటు దోమలు వ్యాప్తి చెందకుండా ఉంటుందన్నారు. కంపోస్టు పిట్‌లతో సరైన విధానంలో వివిధ వ్యర్థాలు పూర్తిస్థాయి సేంద్రియ ఎరువుగా మారుతుందని, వీటిని మనం రసాయన ఎరువుల జోలికి పోకుండా ఆరోగ్యకరంగా ఎరువును పొలాలకు ఉపయోగించుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహించడం జరుగుతోందని, మిగిలిన వారికీ అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్యకుమారి తదితరులు పాల్గొన్నారు

## యోగా, ధ్యానం, మానసిక ప్రశాంతతకు దోహదాం

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**
**మానసిక ప్రశాంతతో రక్తపోటును అధిగమిద్దాం..**



**విజయవాడ, ఆకాంక్ష:** మానసిక ప్రశాంతతకు దోహదమైన యోగాసనాలు, ధ్యానం ద్వారా ఒత్తిడినిక తట్టుకుని రక్తపోటుని నివారించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రక్తపోటు శిభిరాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించి రక్తపోటు పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవనశ్కైలిలో మార్పులు, ఆహార అలవాట్లు నియంత్రణ, శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత చేకుర్చే యెగాసనాలు, ధ్యానం చేయడం ద్వారా రక్తపోటును నియంత్రించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రక్తపోటు అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని రక్తపోటు బారిన పడకుండా స్వీయ నియంత్రణ పద్ధతులను పాటిస్తే ఆరోగ్య వంతమైన జీవనాన్ని గడపవచ్చునన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ఒకవైపు విధినిర్వహణ మరో వైపు కుటుంబ భాధ్యతల కారణంగా ఆనారోగ్యానికి గురి అవుతారన్నారు. నిత్య జీవితంలో యోగా, ధ్యానం ఒక భాగంగా కావాలన్నారు. కొంత సమయం యోగాసనాలనకు కేటాయిస్తే మానసిక ప్రశాంతత పొంది రక్తపోటు వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉండదని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. యం. సుహాసిని, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.



## నీటి వృథాను అరికట్టాలి

**మచిలీపట్నం, ఆకాంక్ష:** ప్రకృతి ప్రసాదిస్తున్న నీటిని ఎక్కువగా వృథా చేస్తున్నామని, దానిని అరికట్టి నీటిని సంరక్షించుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పిలుపునిచ్చారు. శనివారం విశ్వవిద్యాలయం లో నిర్వహించిన స్వర్ణాంధ్ర.స్వచ్ఛంద్రా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు ముఖ్యంగా యువత తమ కళ్ళెదుట జరుగుతున్న వృథాను అరికట్టడానికి బాధ్యతగా పనిచేయాలన్నారు. వర్షాకాలంలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పదివేల మొక్కలు నాటాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి ఆధ్వర్యములో జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, పలువురు ఆచార్యులు, సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

